TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

**మంచిమాట**

విజయం అంటే- తినడానికి తిండిలేని స్థాయి నుంచి తినడానికి సమయంలేని స్థాయికి వెళ్లడం కాదు, మనం మనశ్శాంతిగా తింటూ మన పక్కన మరికొందరికి మనస్ఫూర్తిగా పెట్టే స్థాయికి వెళ్లడం.

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 09 | సోమవారం, ఫిబ్రవరి 09, 2026, | పేజీలు - 08 | వెల : 4/-

# భూపాలపల్లిలో అన్ని సీట్లు గెలవాలి



**జయశంకర్-భూపాలపల్లి, ఫిబ్రవరి 08:** జీవిత కాలం పని చేసినా ఒక్కొక్కసారి పార్టీ టికెట్ రాదని.. అలా వస్తే అదే పెద్ద గుర్తింపు అని భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ బీ ఫారం వస్తే గెలుస్తామన్న వాతావరణం భూపాలపల్లిలో ఉందని వారికి తెలిపారు. ఆదివారం నాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలం చెల్పూర్‌లో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వద్ద భూపాలపల్లి బరిలో దిగిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో సీఎం మాట్లాడుతూ.. టికెట్ రాని వాళ్లకు ఆవేదన ఉంటుందన్నారు. వారితో సమన్వయం చేసుకొని పోవాలంటూ అభ్యర్థులకు సూచించారు. టికెట్ కోసం పోటీపడిన వాళ్లను నిర్లక్ష్యం చేయట్నద్దంటూ హితవు పలికారు.టికెట్ రాని వాళ్లను పార్టీ వదిలేయదని.. వాళ్లకు కాంగ్రెస్ న్యాయం చేస్తుందని వివరించారు. ఓటర్లను ఒకటికి నాలుగు సార్లు కలవాలని అభ్యర్థులకు స్పష్టం చేశారు. సమస్యలను పరిష్కరిస్తారనే నమ్మకం కలిగించిన వాళ్లకే ప్రజలు ఓట్లు వేస్తారని తెలిపారు. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి ఓటు అడగాల్సి ఉందన్నారు. కార్యకర్తల కోసం నాయకులు కష్టపడాల్సి ఉందని చెప్పారు. పార్టీని గెలిపించుకొని పనులు చేయించుకోవాలని అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. భూపాలపల్లిలో అన్ని సీట్లు గెలవాలంటూ అభ్యర్థులను ఆదేశించారు. పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు చేసే బాధ్యత తనదని అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సభలో పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులతోపాటు స్థానిక ఎంపీ పాల్గొన్నారు.అబద్ధాలు పుట్టిందే బీఆర్ఎస్ పార్టీతో.. : ఎమ్మెల్యే గండ్రభూపాలపల్లి జిల్లా పోతుందంటూ మున్సిపల్ ఎన్నికల వేళ.. బీఆర్ఎస్ అభ్యర్థులు అబద్ధాలు చెబుతున్నారంటూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మండిపడ్డారు. అబద్ధాలు పుట్టిందే బీఆర్ఎస్ పార్టీతో అని ఆయన ఎద్దేవా చేశారు. పాత రేషన్ కార్డులో పేర్లు ఎక్కించలేని పరిస్థితి గత ప్రభుత్వంలో ఉందని గుర్తు చేశారు. సింగరేణి కార్మికుల్లో సుమారు 200మంది డిస్మిసయ్యారని వారికి తిరిగి ఉద్యోగాలు వచ్చేలా చేయాలని స్పష్టం చేశారు.మహిళలను కోటీశ్వరులు చేయడమే సీఎం రేవంత్ లక్ష్యం: ఎంపీ కడియం కావ్యకోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని వరంగల్ ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు. అలాగే భూపాలపల్లికి రైల్వే లైన్ కావాల్సి ఉందన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వంలో ఉన్న వారికి ఓటు వేస్తేనే అభివృద్ధి జరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు.కొత్త భూభారతి చట్టంలో భూ సమస్యలు ఉండవు: మంత్రి పొంగులేటిసన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వచ్చే ఏప్రిల్‌లో కేబినెట్‌లో నిర్ణయం తీసుకొని 2వ విడత ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభిస్తామన్నారు. అర్హులైన పేదవారికి 100 శాతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతంలో చాలా చోట్ల భూములకు సరైన పత్రాలు లేవని తెలిపారు. కొత్త భూభారతి చట్టం ప్రకారం ఎటువంటి భూ సమస్య లేకుండా చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. మీకు సంక్షేమ పథకాలు అందజేయడం వల్లే సర్పంచ్ ఎన్నికల్లో 68 శాతానికి పైగా గెలిచారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు.

# భారత్ - మలేషియా నవశకం

## కీలక రంగాలపై ఇరు ప్రధానుల ఒప్పందాలు



**న్యూ ఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ మలేషియాలో రెండో రోజు పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో మలేషియా ప్రధాని ఇబ్రహీంతో చర్చలు జరిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ అంశాలపై ఇద్దరి మధ్య చర్చలు జరిగాయి. పలు కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య ఒప్పందాలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగించారు. భారత్-మలేషియా మధ్య సంబంధాలు ప్రత్యేకమైనవని వ్యాఖ్యానించారు. టూరిజంలో పరస్పర సహకారం..డిజిటల్, బయోటెక్, ఐటీలో పరస్పర పెట్టుబడులు పెరిగాయని వివరించారు. టూరిజంలో పరస్పర సహకారం కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఏఐ, డిజిటల్ టెక్నాలజీల్లో పరస్పర సహకారంపై ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. సెమీకండక్టర్లు, ఆరోగ్యం, ఆహార భద్రత రంగాల్లో ఒప్పందాలు జరిగాయని వివరించారు. ఉగ్రవాద నిర్మూలనకు రెండు దేశాలు కలిసి సంయుక్తంగా పనిచేస్తాయని ప్రకటించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అభివృద్ధి, శాంతికి కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ప్రపంచ వృద్ధి, వాణిజ్యానికి ఇండో-పసిఫిక్ ప్రాంతం కీలకమని చెప్పుకొచ్చారు.ఉగ్రవాదంపై రాజీ పడే ప్రసక్తే లేదు..ఈ వేదికగా ఉగ్రవాదం మీద పోరుపై భారత్ వైఖరిని మరోసారి ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాదం మీద పోరుపై భారతదేశ సందేశం స్పష్టంగా ఉందని తెలిపారు. ద్వంద్వ ప్రమాణాలు లేవని.. రాజీ పడే ప్రసక్తే లేదని చెప్పుకొచ్చారు. శాంతి కోసం చేసే అన్ని ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అరికట్టడం, నిఘా భాగస్వామ్యం, సముద్ర భద్రతలో భారత్ - మలేషియా మధ్య సహకారాన్ని బలోపేతం చేస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# అన్నం పెట్టినోళ్లకు ఓటేద్దామా

# సున్నం పూసినోళ్లకు ఓటేద్దామా



**మెదక్ జిల్లా:** అన్నం పెట్టినోళ్లకు ఓటేద్దామా.. సున్నం పూసినోళ్లకు ఓటేద్దామా అని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ప్రశ్నించారు. మెదక్ జిల్లా సదాశివపేటలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. సదాశివపేటలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని అనిపిస్తోందని అన్నారు. రెండున్నరేళ్లలో రేవంత్ సర్కార్ చేసిందేమీ లేదని హరీశ్‌రావు విమర్శించారు. భార్యకు బస్సు ఫ్రీ ఇచ్చి.. భర్తకు డబుల్ టికెట్ ఇచ్చాడని అన్నారు. ఏం మంచి పని చేశామని ఓట్లు వేయమని అడుగుతారని ప్రశ్నించారు. రేవంత్ నోటి వెంట బూతులు తప్ప మంచిమాటలు రావడం లేదని మండిపడ్డారు. రూ.4వేల పింఛన్ ఇవ్వలేదు.. ఒక్కొక్కరికీ రూ.52వేలు బాకీ పడ్డారని అన్నారు. అవ్వాతాతలు మీకు ఇవ్వాల్సిన బాకీ డబ్బులు రూ.52 వేలు ఇవ్వాలని నిలదీయాలని సూచించారు.సదాశివపేట, సంగారెడ్డిలో మంచి ఆస్పత్రులు కట్టామని హరీశ్‌రావు తెలిపారు. బిడ్డ పుడితే రూ.13 వేలు ఇచ్చి అంబులెన్స్‌లో జాగ్రత్తగా ఇళ్ల వద్ద దించామని పేర్కొన్నారు. సదాశివపేటలో మంచినీటి కష్టాలు తీర్చింది కేసీఆర్ అని తెలిపారు. కల్యాణలక్ష్మీ కింద ఆడబిడ్డల పెళ్లి రూ.లక్ష ఇచ్చామని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తులం బంగారం ఇస్తానని చెప్పిండని.. ఇంతవరకూ ఇచ్చిండా అని ప్రశ్నించారు. ఏ ఒక్కరికైనా తులం బంగారం వచ్చిందా అని నిలదీశారు.డబ్బులు ఇచ్చి కాంగ్రెసోళ్లు ఓట్లు పెట్టించుకుంటారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెసోళ్లు రూ.5వేలు ఇచ్చిండ్రు.. ఓటు మాత్రం కారుకు వేస్తానని ఓ వృద్ధురాలు చెప్పిందని పేర్కొన్నారు. 50 పడకల ఆస్పత్రి కట్టామని.. కొత్త బస్టాండ్ కూడా కట్టించామని చెప్పారు. సదాశివపేటలో రూ.250 కోట్ల అభివృద్ధి చేపట్టామని తెలిపారు. మోసం చేసిన కాంగ్రెస్‌కు ఓట్లు వేసి గోసపడదామా అని ప్రశ్నించారు. గొర్రె పిల్లల పథకం, చేప పిల్లల పథకం బంద్ అయ్యిందని చెప్పారు. కేసీఆర్ కిట్ బంద్.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్ అయ్యిందని అన్నారు. కేసీఆర్ పథకాలన్నింటినీ సీఎం రేవంత్ రెడ్డి బంద్ పెడుతున్నాడని తెలిపారు. అన్ని పథకాలు బంద్ పెట్టి గోసపెడుతున్న రేవంత్‌కు ఓట్లేద్దామా అని ప్రశ్నించారు.కాంగ్రెసోళ్లు బట్టేబాజ్ మాట్లాడుతుండ్రు అని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక స్పెషల్ ప్యాకేజీ తెచ్చి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. సదాశివపేట సమస్యలన్నీ బాగు చేయించే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. కేసీఆర్ హయాంలో మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చి అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. బస్తీ దవాఖానాలు, వీధిలైట్లు, రోడ్లు, పార్కులు ఏర్పాటు చేశామని తెలిపారు. హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్ల స్మశానవాటికలకు రూ.5 ఎకరాల చొప్పున ఇచ్చామని పేర్కొన్నారు. పట్టణాల్లో చెత్త ఎత్తని ముఖ్యమంత్రి, చెత్త మాటలు మాట్లాడుతుండని మండిపడ్డారు. లాగుల తొండలు వదులుతా.. పేగులు తీసి మెడలో వేసుకుంట.. గుడ్లు పీకి గోటీలాడుతా అని అంటున్నారని తెలిపారు. ఇలాంటి భాషనా ఓ ముఖ్యమంత్రి మాట్లాడేదని మండిపడ్డారు.బీసీ, ఎస్సీ, ఎస్టీలు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలను మోసం చేసిండని హరీశ్‌రావు మాట్లాడారు. ఏ ఒక్కరినీ వదలకుండా అన్ని వర్గాలనూ మోసం చేసిండని మండిపడ్డారు. డిక్లరేషన్లు మరిచిపోయిండు అని.. బూతుల డిక్లరేషన్లు చేసిండని తెలిపారు. ఈ బూతుల ముఖ్యమంత్రి ఓటుతో గట్టి బుద్ధి చెప్పాలని సూచించారు. చెత్త మాటలు వద్దు.. అభివృద్ధి కావాలంటూ ఓటుతో తెలియజెప్పాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులందరినీ గెలిపించుకోండని.. మీ సమస్యలన్నీ పరిష్కరించే బాధ్యత నాది అని స్పష్టంచేశారు.

## నీట్ యూజీ 2026 నోటిఫికేషన్ విడుదల రిజిస్ట్రేషన్లు ప్రారంభం





**హైదరాబాద్ :** వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న నీట్-యూజీ 2026 నోటిఫికేషన్ విడుదలైంది. దేశం లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పరీక్షకు సంబంధించి రిజిస్ట్రేషన్లు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్ష ద్వారా ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ కోర్సులు, బీవీఎస్సి, ఏహెచ్, బీహెచ్ఎంఎస్‌తోపాటు బీఎస్సీ నర్సింగ్ (ఎమ్మెన్నెస్) వంటి కోర్సుల్లో సీట్లను భర్తీ చేస్తారు.నేటి నుంచి నీట్ రిజిస్ట్రేషన్లను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) తమ సైట్ లో ప్రారంభించింది. దరఖాస్తు చేసుకోవచ్చు. అంటే వచ్చే మార్చి 8, రాత్రి 9 గంటలవరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. అలాగే ఫీజు చెల్లించేందుకు అదే రోజు రాత్రి 11.50 గంటల వరకు అవకాశం ఉంది. అప్లికేషన్లలో పొరపాట్లు సరిదిద్దుకునేందుకు మార్చి 10-12 వరకు అవకాశం ఉంది. మే 3న, ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు.

# అది అభయహస్తం కాదు భస్మాసుర హస్తం



**వికారాబాద్ జిల్లా :** ఉద్యోగాల పేరుతో యువతను కాంగ్రెస్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఆయన స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లా తాండూరులో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇందిరా చౌక్ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజల్ని మోసం చేశారని మండిపడ్డారు.వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని రేవంత్ ప్రగల్భాలు పలికారని చెప్పారు. రేవంత్ పాలనలో యూరియా కష్టాలు తప్పడం లేదని అన్నారు. చెప్పులు క్యూలైన్లలో పెట్టి ఎదురు చూడాల్సిన దుస్థితి దాపురించిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడూ యూరియా కొరత లేదని మండిపడ్డారు. రైతుబంధు అడిగితే.. లాగులో తొండలు విడుస్తానని అంటున్నాడని విమర్శించారు.రెండున్నరేళ్లుగా సంక్షేమాభివృద్ధి లేక ప్రజలు గోసపడుతున్నారని తెలిపారు. బతుకమ్మ చీర లేదు.. కేసీఆర్ కిట్ లేదని విమర్శించారు. ప్రతి పంటకు రూ.500 బోనస్ ఇస్తామని బోగస్ మాట చెప్పిండని మండిపడ్డారు. ఫిబ్రవరి 8వ తేదీకి కూడా రైతుబంధు పడలేదని తెలిపారు. వృద్ధులకు రూ.4వేల పింఛన్ ఇస్తామని మోసం చేశాడని అన్నారు. అత్తకు, కోడలికి ఇద్దరికీ రూ.2500 ఇచ్చిండా అని ప్రశ్నించారు. తులం బంగారం, రూ.4వేల పింఛన్, విద్యా భరోసా, నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.2500, స్కూటీలు ఇస్తామని అనేక హామీలు ఇచ్చిండని అన్నారు. కాంగ్రెస్ అడ్డగోలు హామీలు నమ్మి ప్రజలు మోసపోయిండని అన్నారు. అరచేతిలో వైకుంఠం చూపి అభయహస్తం చూపారని.. అది అభయహస్తం కాదని.. భస్మాసుర హస్తమని అన్నారు. హామీలపై నిలదీస్తే కేసులు పెడుతున్నారని తెలిపారు. ఎన్ని కేసులు పెట్టిన భయపడమని స్పష్టం చేశారు. 420 హామీలు అమలయ్యే దాకా ప్రశ్నిస్తూనే ఉంటామని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల్లో అబద్ధాలాడి అయినా గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని కేటీఆర్ విమర్శించారు. మొదటిసారి మోసం చేస్తే తప్పు ఎదుటి వారిదవుతుంది.. రెండోసారి మోసపోతే తప్పు మనది అవుతుందని అన్నారు.

# మార్చి 31 కల్లా నక్సలిజానికి చెల్లుచీటీ



**రాయ్‌పూర్:** వామపక్ష తీవ్రవాదంపై పోరాటంలో కేంద్రం చేపట్టిన వ్యూహం సత్ఫలితాలను ఇస్తోందని, ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా తుదముట్టిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. మరి కొద్ది వారాల్లో కేంద్రం ప్రకటించిన గడువు ముగుస్తుండటంతో రాయ్‌పూర్‌లో అమిత్‌షా ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. నక్సల్స్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించారు. అనంతరం ఆ వివరాలను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన తెలియజేశారు.నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లపై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, అధికారులతో రాయ్‌పూర్‌లో అదివారంనాడు సమీక్షా సమావేశం జరిపినట్టు అమిత్‌షా తెలిపారు. సెక్యూరిటీ టీమ్‌లను ఏకం చేయడం, మౌలిక వసతుల విస్తరణ, మావోయిస్టుల ఆర్థిక నెట్‌వర్క్‌ను దెబ్బతీయడం, లొంగుబాటు పాలసీలు వంటివి నక్సలిజంపై పోరాటంలో సత్ఫలితాలను ఇచ్చినట్టు చెప్పారు. మార్చి 31వ తేదీలోగా దేశంలో నక్సలిజాన్ని సంపూర్ణంగా నిర్మూలిస్తామని వివరించారు.రాయ్‌పూర్ అటల్ నగర్‌లోని ఒక హోటల్‌లో జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ, కేంద్ర హోం కార్యదర్శి, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, హోం వ్యవహారాల శాఖ స్పెషల్ సెక్రటరీ (అంతర్గత భద్రత) తదితరులు పాల్గొన్నారు. సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్స్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, జార్ఖండ్, తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## జీవితం సూటిగా సాగదు- ఫ్లెక్సిబుల్‌గా ఉండి పట్టుదలతో ముందుకు వెళ్లండి'

### - జెన్‌జీకి రాహుల్ గాంధీ సందేశం



**న్యూ ఢిల్లీ :** నేటి యువత జీవితంపై అతిగా ఒత్తిడి పడాల్సిన అవసరం లేదన్నారు కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. జీవితం ఎప్పుడూ ఒకే దారిలో సూటిగా సాగదని అభిప్రాయపడ్డారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆలోచనలు మార్చుకుంటూ, పట్టుదలతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని జెన్‌జీకి సందేశం ఇచ్చారు. ఆదివారం దిల్లీలో యూఏఈకి చెందిన ఎన్‌ఆర్ఐ జెన్‌జీ విద్యార్థులతో రాహుల్ గాంధీ ప్రత్యేకంగా సమా వేశమయ్యారు. యువత అడిగిన ప్రశ్నలకు ఆయన నేరుగా, ఎలాంటి ఫిల్టర్లూ లేకుండా సమా ధానాలు ఇచ్చారు.ఆ సంభాషణకు సంబంధించిన వీడియోను తన యూట్యూబ్ ఛానల్‌లో పంచు కున్నారు. విద్యార్థులతో చర్చలో నేటి యువత ఎదుర్కొంటున్న ఒత్తిడులు, భవిష్యత్‌పై అనిశ్చితి, కెరీర్ ఎంపికలపై సందేహాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. కెరీర్‌తో పాటు ప్యాషన్‌ను ఎలా స్వేచ్ఛగా ఆలోచించడానికి, మాట్లాడడానికి ధైర్యం ఎలా పెంపొందించుకోవాలి ఇతరుల విమర్శలు, జడ్జ్‌మెంట్‌ను ఎలా ఎదుర్కోవాలి? వంటి ప్రశ్నలను విద్యార్థులు ముందుంచారు.వారిలో చాలామంది తమకు ఆత్మవిశ్వాసం తక్కువగా ఉందని, ఇతరులు ఎలా చూస్తారోనన్న భయం వెంటాడుతోందని తెలిపారు. దీనిపై స్పందించిన రాహుల్ గాంధీ, సమాజం మనపై లేబుల్స్ వేయడానికి ప్రయత్నిస్తుందని, కానీ మన అసలైన వ్యక్తిత్వాన్ని మనమే నిర్ణయించుకోవాలని సూచించారు. "ప్రపంచం మీకు మీరు ఎవరో చెబుతుంటుంది. కానీ మీకు మీరు నిజాయితీగా ఉండటం ముఖ్యమైంది" అన్నారు.

## దేవరపల్లి ఆశ్రమ బాలుర హాస్టల్ విద్యార్థుల

# అస్వస్థతపై సీఎం సీరియస్



**అమరావతి, ఫిబ్రవరి 8:** ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం జిల్లా మారేడుమిల్లి మండలం దేవరపల్లి గిరిజన ఆశ్రమ బాలుర వసతి గృహంలో (హాస్టల్) విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అధికారులతో (ఆదివారం) అమరావతిలో సమీక్ష నిర్వహించిన ఆయన, రేపటిలోగా (ఫిబ్రవరి 9) సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.సీఎం సమీక్ష ఆదేశాలుఅమరావతిలోని సచివాలయంలో అధికారులతో ఈ ఘటనపై సమీక్షించిన సీఎం చంద్రబాబు, విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్నారు. 'హాస్టళ్లలో విద్యార్థులకు ఏమైనా జరిగితే ముందుగా సంబంధిత అధికారులను సస్పెండ్ చేసి, తర్వాతే మిగతా విషయాలు చర్చిస్తాను' అని ఆయన హెచ్చరించారు. రేపటిలోగా ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఆహార నాణ్యత, హైజీన్, వంట సిబ్బంది పర్యవేక్షణపై వివరణాత్మక విశ్లేషణ కావాలన్నారు. నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు (సస్పెన్షన్, డిపార్ట్‌మెంటల్ ఇన్వెస్టిగేషన్) తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

# సిపిఎం పార్టీ 13 వార్డు అభ్యర్థి జరీనా బేగం

**- అత్యధిక మెజార్టీతో గెలిపించండి సుత్తి కొడవలి చుక్క.. పేదల జీవితాలను మారుస్తుంది పక్కా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**





**నమస్తే భారత్ షాద్ నగర్ ఫిబ్రవరి08:** జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలలో పేద ప్రజలు ఆదరిస్తే అభివృద్ధి చేస్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు ఆదివారం నాడు ఫరూక్నగర్ ప్రజలకు ఎన్నికల ప్రచారంలో భాగంగా వీధి, వీధి తిరుగుతూ ప్రజలను కలుస్తూ సమస్యలు తెలుసుకుంటూ ఆదరిస్తే అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పగడాల యాదయ్య మాట్లాడుతూ, 13 వ వార్డులో ఇప్పటికి పేద ప్రజలకు సొంత నివాస గృహాలు లేకపోవడం విచారకరమని ఆయన అన్నారు. చిన్న, చిన్న పూరి గుడిసెలలో నివసిస్తూ కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని రెండు మూడు రోజులకు ఒకసారి నీళ్లు రావడం వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఈ కాలనీలో ఎక్కువగా పాత ఇనుప సామాన్లు కొనుగోలు అమ్మకాలు పై ఆధారపడి జీవించే కుటుంబాలు ఎక్కువగా ఉండటం వల్ల రోజు నిత్యం ప్రజలు అనేక సమస్యలతో సతమత అవుతున్నారు కనీసం రోడ్డు సౌకర్యం కూడా సరిగా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ కాలనీలో ఎక్కువగా పేదరికంలో ఉండి కనీసం పిల్లలకు చదువు కొనే అవకాశం లేకుండా ఉందని రోజువారి కూలి చేస్తేనే ఇల్లు గడిచే పరిస్థితి ఉన్న అనేక రకాల కార్మికులు ఈ కాలనీలో నివాసం ఉంటున్నారని అన్నారు. మార్కెట్లో పనిచేసే చోట కూలీలు, మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులు లోడింగ్ అన్ లోడింగ్ చేసే కార్మికులు ఎక్కువగా ఉన్నారని లారీ డ్రైవర్లు డీసీఎం డ్రైవర్లు సొంతంగా ఆటో నడుపుకునే కార్మికులు ఇన్ని రకాల కార్మికులు ఉన్న ఈ కాలనీలో కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదని అన్నారు. వార్డు అభ్యర్థి జరీనా బేగం అలిముద్దీన్ మాట్లాడుతూ ఈ వార్డు ప్రజలు తనను, ఆదరించి ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని ఆయన సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు నాయకులు శ్రీను నాయక్ ముకిత్. మహిముద్దీన్ బసి రుద్దీన్ ఈశ్వర్ బి సా సాయిబాబు శ్రీకాంత్ నరసింహ బేరి శ్రీనివాస్ మహమ్మద్ బాబు రాజు వెంకటేష్ బాలరాజు శివ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# 16వ వార్డుఅభివృద్ధి చేసి చూపిస్తాంఅల్కురి పా వాని,



**నమస్తే భారత్, 08-02-2026,,,నారాయణపేట జిల్లా** మక్తల్ మున్సిపాలిటీ 16 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అల్కూరి పావని కి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారి సతీమణి లలిత గారు. ఉదయాన్నే వార్డు లోని ప్రతీ ఇంటికి తిరిగి అల్కూరి పావని ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాలనీలోని మహిళలు లలిత గారిని ఆప్యాయంగా పలకరించి సాదరంగా ఆహ్వానించారు.

# మైనారిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ సర్వర్ ను పరామర్శించిన

**- డోర్నకల్ ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్**



**నమస్తే భారత్:-మరిపెడ** మహబూబా జిల్లా మరిపెడ మున్సిపాలిటీ లో ఐదో వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు సయ్యద్ సర్వర్ భాయ్ ని పరమశించిన ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్. ఐదవ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు బైక్.ప్రమాదంలో గాయ పడ్డ మైనారిటీ నాయకులు సయ్యద్ సర్వార్ భాయ్ ని ఎమ్మెల్యే డాక్టర్ రామ్ చంద్రునాయక్ పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు యుగేందర్ రెడ్డి అభినవ్ బాబు మండల పార్టీ ఆదియాక్షులు రఘువీరా రెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ ఐలామల్లు మాజీ సర్పంచ్ రాంలాల్ సీనియర్ నాయకులు అంబరీష మెంతు అశోక్ గుండగాని వెంకన్న మున్సిపాలిటీ ఆదియాక్షులు తాజ్ రవి నాయక్ శ్రీనివాస్ నాయక్ నరసింహ రెడ్డి వాజీద్ అఫ్రోజ్ పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి అబాకస్ పరీక్షలో శ్రీవిద్య పాఠశాల విద్యార్థుల విజయం


**- జాతీయ స్థాయికి ఎంపికైన హేమన్**

**పాపన్న పేట, ఫిబ్రవరి 08:(నమస్తే భారత్ ప్రతినిధి)**
రాష్ట్ర స్థాయి అబాకస్ పరీక్షలో పాపన్న పేట శ్రీ విద్య స్కూల్ విద్యార్థి టి.హేమన్ ద్వితీయ ర్యాంక్ సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు.. హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలు ఆదివారం నిర్వహించారు. ఇందులో వివిధ జిల్లాలకు చెందిన 580 పాఠశాల నుండి 806 మంది విద్యార్థులు పోటీ పరీక్షలో పాల్గొన్నారు... శ్రీ విద్యపాఠశాల నుండి ఐదు కేటగిరీలలో విద్యార్థులు పాల్గొని పరీక్షలు రాయగా స్టార్ జూనియర్ లెవెల్ వన్ లో హేమన్ ద్వితీయ ర్యాంక్ సాధించి జాతీయస్థాయికి ఎంపికయ్యాడు.. హార్దిక్ రామ్ ఫోర్త్ ర్యాంక్ సాధించారు. స్టార్ జూనియర్ లెవల్ త్రీ లో =. రోహిత్ జీనియస్ బహుమతి సాధించారు.. జూనియర్ క్యాటగిరి వన్ లో ఆర్. శ్రీజ తృతీయ ర్యాంక్ సాధించిగా. జూనియర్ కేటగిరి లెవెల్ 2 లో షీజా తనహి తృతీయ ర్యాంక్ సాధించింది.. .రాష్ట్ర స్థాయి లో జరిగిన పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా..కరస్పాండెంట్ నీరలాక్షప్ప, సుమన్,




ఉపాధ్యాయురాలు దుర్గ, ప్రియాంక. స్రవంతి. వనజ. పల్లవి. వసుంధర. నిర్మల.. అపూర్వ. కృష్ణవేణి..లు అభినందించారు...

# 2026 UGC చట్టం. కేంద్ర ప్రభుత్వం గొప్ప చట్టాన్ని తీసుకొచ్చింది



**నమస్తే భారత్ / ఉట్కూర్ మండలం** సమాచారహక్కు చట్టం2005. పరిరక్షణ ఐక్యవేదిక ఉమ్మడి మహబూబ్ గర్ జిల్లా అధ్యక్షుడు. కొనింటి,నర్సి ములు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చేన నూతన. ఖ+జ చట్టం 2026.ప్రస్తుతం దేశానికి ఈ చట్టం ఎంతో అవసరం ఉంది.ఈ చట్టం తేవడం తో ప్రజలు హర్షేతిరేకలు వ్యక్థమవుథుంది. అని సమాచార హక్కు చట్టం 2005. పరిరక్షణ ఐక్యవేదిక ఉమ్మడి మహబూబ్ నగర్, జిల్లా,,కొనింటి, నర్సిములు. బుధవారం మండల కేంద్రం లోని విలేకరుల సమావేశంలో తెలిపారు

# కార్మికలోకం కదం తొక్కితే..కేంద్రం దిగిరావాల్సిందే!

**నమస్తే భారత్:టేకులపల్లి:ఫిబ్రవరి,8** 12 నుంచి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కార్మిక సంఘాల సమరశంఖంకేంద్ర ప్రభుత్వం మొండిగా అమలు చేయదలచిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల పాలిట మరణశాసనాలని,వాటిని రద్దు చేసే వరకు విశ్రమించేది లేదని కార్మిక సంఘాల నాయకులు స్పష్టం చేశారు.ఈ నెల 12వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా చేపట్టనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.గని ముంగిట గర్జించిన కార్మిక నేతలు ఆదివారం ఉదయం కోయగూడెం ఓపెన్ కాస్ట్ గని వద్ద ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో భారీ గేట్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐ ఎన్ టి యు సి, ఏఐటియుసి,సిఐటియు,ఐఎఫ్ టి యు ప్రతినిధులు ప్రసంగించారు.కేంద్రం తీసుకువచ్చిన కొత్త చట్టాలు 40 కోట్ల మంది కార్మికుల జీవితాలను అంధకారంలోకి నెట్టేలా ఉన్నాయని వారు ధ్వజమెత్తారు.కార్మిక కోడ్లతో ముంచుకొస్తున్న ముప్పు సమావేశంలో నాయకులు వంద ఏళ్ల పోరాట ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చేసింది.కంపెనీల మూసివేత,లేఆఫ్‌ల విషయంలో యజమానులకు అపరిమిత అధికారాలు ఇవ్వడం వల్ల కార్మికులు ఏ క్షణమైనా రోడ్డున పడే ప్రమాదం ఉంది.ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే 'సమ్మె' హక్కుపై కఠినమైన నిబంధనలు విధించడం దుర్మార్గమని నాయకులు మండిపడ్డారు.ఐక్య పోరాటమే ఏకైక మార్గం కేంద్రం తన కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోకపోతే రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు



హెచ్చరించారు.12వ తేదీన జరిగే సమ్మెలో సంఘటిత,అసంఘటిత రంగాల కార్మికులు,ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మిరియాల రంగయ్య,సీఐటీయూ నేత మంద నరసింహారావు,ఐఎఫ్టీయూ సాదినేని వెంకటేశ్వర్లు,సీతారామయ్య,నజీర్ అహ్మద్ తదితర ముఖ్య నేతలు,కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లో ప్రైవేటు వ్యాపార కార్యక్రమాలు నిర్వహించటానికి వీల్లేదు.

**- అనుమతులను రద్దు చేయాలి.**



**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్.:** ప్రభుత్వ భూముల్లో ప్రైవేటు వ్యక్తుల వ్యాపార కార్యక్రమాలు నిర్వహించడానికి వీలులేదని దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య అన్నారు.ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు భద్రాచలం పట్టణంలో అదే కాలేజీ గ్రౌండ్ లో ఎన్నో నిర్వహించారు. జబర్దస్త్ లాంటి అశ్లీలత ఎక్కువగా ఉండే కార్యక్రమాలు బహిరంగ ప్రదేశాలలో అందులో ప్రభుత్వ భూముల్లో ఎలా నిర్వహిస్తారని మేం ప్రశ్నిస్తున్నాం. వ్యాపార పరమైన కార్యక్రమాలకు కాలేజీ గ్రౌండ్ లో ఏ విధంగా కేటాయించారు పట్టణ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. గతంలో కూడా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజాధనాన్ని దోచుకున్న సందర్భాలు ఉన్నాయని అన్నారు. ప్రైవేటు వ్యక్తుల వ్యాపార లబ్ధికోసం ప్రభుత్వ భూములు కేటాయిస్తే సహించేది లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అశ్లీలత ఎక్కువగా ఉండే జబర్దస్త్ లాంటి కార్యక్రమాలు బహిరంగ ప్రదేశాలలో నిర్వహించకుండా వారికి ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని కోరుతున్నాము.

# బుడ్డ బిల్డింగ్‌లో మంటలు ఆర్పేందుకు మూడు గంటలు పట్టిందా.

**నమస్తే భారత్** ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్ని ప్రమాదం వెనుక కుట్ర ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డినే ల్యాబ్‌ను తగులబెట్టించాడని ప్రజలంతా భావిస్తున్నారని తెలిపారు. ఆధారాలు నాశనం చేసి కేసు నుంచి బయటపడాలని రేవంత్ రెడ్డి స్వయంగా కుట్ర పన్ని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో ఆధారాలు లేపేసిండని విమర్శించారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. మేమంతా మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఉండగా రేవంత్ రెడ్డి ఈ కుట్ర చేశారని ఆరోపించారు.ఓటుకు నోటు కేసు జగద్విదితమని కేటీఆర్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి 2015లో ఎమ్మెల్యేలను కొనడానికి వచ్చి రూ.50లక్షల బ్యాగుతో కెమెరాల ముందు దొరికాడని గుర్తుచేశారు. ఈ కేసు నుంచి బయటపడటానికే రేవంత్ రెడ్డి కుట్ర చేశాడని అన్నారు. ఓటుకు నోటు కేసు విచారణ న్యాయస్థానంలో తుది దశకు వచ్చిందని తెలిపారు. చివరి దశలో ఆధారాలు మాయం చేయడానికి పన్నిన కుట్ర అని అనుమానం వ్యక్తం చేశారు.చలికాలంలో అగ్ని ప్రమాదాలు జరుగుతాయాదొంగతనం చేసి దొరికిపోవడం రేవంత్ రెడ్డికి అలవాటే అని కేటీఆర్ విమర్శించారు. అగ్ని ప్రమాదాలు ఎప్పుడు జరుగుతాయి? చలికాలంలో ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు జరుగుతాయా అని ఆయన నిలదీశారు. చలికాలం పొద్దున 10 గంటలకు అగ్ని ప్రమాదం జరిగిందట.. రేవంత్ రెడ్డి చెప్పే మాటలు మనం నమ్మాలా అని ప్రశ్నించారు. ఇది చేయించబడిన అగ్ని ప్రమాదం అని అన్నారు. తన క్రిమినల్ మనస్తత్వంతో రేవంత్ రెడ్డినే ల్యాబ్‌ను తగులబెట్టించాడని తెలిపారు.బుడ్డ బిల్డింగ్‌లో మంటలు ఆర్పడానికి మూడు గంటలు పట్టిందానేరాల విచారణలో ఫోరెన్సిక్ కీలక విభాగమని కేటీఆర్ తెలిపారు. వేలాది కేసుల వివరాలు అగ్గికి బుగ్గి అయ్యాయని పేర్కొన్నారు. ఎంతోమంది క్రిమినల్స్ తప్పించుకునే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. టీజీఎఫ్ఎస్ఎల్ ప్రకటన తూతూ మంత్రంగా ఉందని తెలిపారు. ఏం నష్టం జరగ లేదంటూ డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఒక ఇన్‌స్పెక్టర్ నిజాయితీగా పనిచేశాడని చెప్పారు.తన క్రిమినల్ మనస్తత్వంతో రేవంత్ రెడ్డినే ల్యాబ్‌ను తగులబెట్టించాడని ఉదయం 10 గంటలకు అగ్ని ప్రమాదం జరిగినట్లు ఎఫ్ఐఆర్‌లో స్పష్టంగా రాశారని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల దాకా మంటలు అదుపు చేయలేదని.. బుడ్డ బిల్డింగ్‌లో మంటలు ఆర్పడానికి మూడు గంటలు పట్టిందా అని ప్రశ్నించారు. సాక్ష్యాలన్నీ మాయం చేయడానికి పోలీసులు సహకరించారని అన్నారు. మూడు అంతస్తుల భవనంలో మంటలు ఆర్పడానికి మూడు గంటలు పడుతుందంటే నమ్మాలా అని ప్రశ్నించారు. మొదటి మంటలు ఆర్పడానికే మూడు గంటలా అని నిలదీశారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 1
సోమవారం, ఫిబ్రవరి 09, 2026
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# కిష్టారం ప్రగతి పథం..సీసీ రోడ్డుతో కొత్త రూపం!



**నమస్తే భారత్:టేకులపల్లి,ఫిబ్రవరి 08**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం కిష్టారం గ్రామ పంచాయతీ రామాలయం నుండి అంగన్వాడీ వరకు 80 లక్షల వ్యయంతో 940 మీటర్ సీసీ రోడ్డు మంజూరు అయిన సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాజీ సర్పంచ్ కోరం ఉమా-సురేందర్ గ్రామస్థులతో కలిసి కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కిష్టారం సర్పంచ్ కొర్స రామ కృష్ణ,ఉప సర్పంచ్ లక్ష్మినారాయణ,కోయగూడెం సర్పంచ్ సుభాష్ చంద్ర బోస్,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,వార్డ్ సభ్యులు,వర్క్ ఇన్స్పెక్టర్ దిలీప్,నాయకులు పెరుగు సత్యనారాయణ,రేఖ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు వీరవనితలు ఆలోచించి ఓటు వేయాలి

**- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**





**నర్సంపేట ఫిబ్రవరి 8 (నమస్తే భారత్ ) :**
నర్సంపేట అంటేనే పోరాటల గడ్డ ఉద్యమాల అడ్డా , మున్సిపల్ ఎన్నికల్లో ఓరుగల్లు వీరవనితలు ఆలోచించి ఓటు వేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అదివారం నర్సంపేటలో వరంగల్ రోడ్డు కూడలి నుంచి అంబేడ్కర్ కూడలి వరకు జరిగిన రోడ్డు షోలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అంబేడ్కర్ కూడలిలో జరిగిన స్ట్రీట్ కార్నర్ సమావేశంలో ఆయన ప్రసంగించారు.తెలంగాణ ఉద్యమంలో నర్సంపేటకు ప్రత్యేక స్థానం ఉందని, రాష్ట్రంలోనే అతిపెద్ద తెలంగాణ తల్లి విగ్రహం ఇక్కడే ఉందని తెలిపారు. ఒక్క తప్పు ఓటు వేసినందుకు రెండేళ్లుగా గోస పడుతున్నాం. హామీల పేరుతో మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ కు మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.తులం బంగారం ఇస్తాన్నన్నారు... రాలె. 4000 పెన్షన్ ఇస్తాన్నన్నారు .. రాలె బతుకమ్మ చీర రాలె ,రంజాన్ తోఫా రాలె,సకాలంలో రైతులకు యూరియా రాలె ,డిసెంబర్ లో ఇవ్వవలసిన రైతు బందు ఫిబ్రవరి వచ్చిన రైతు బంధు రాలె,అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని దొంగ హామిలేనన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయండి అని అభ్యర్థించారు. 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాల అని అన్నారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ సీఎం కేసీఆర్ హయాంలో నర్సంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని తెలిపారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని, ఆయన తిరిగి సీఎం కావడం ఖాయమని అన్నారు.ఆయన వెంట మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపనేని నరేందర్, మునిగాల వెంకటరెడ్డి ,రాయిడి రవీందర్ రెడ్డి , తక్కళ్ళపెల్లి రవీందర్ రావు , నల్లా మనోహర్ రెడ్డి ,నాడెం శాంతికుమార్ ,బత్తిని శ్రీనివాస్ గౌడ్ ,నాగెల్లి వెంకటనారయణ ,మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత



**ఖానాపురం ఫిబ్రవరి 8 ( నమస్తే భారత్ ) :** ఖానాపురం మండలం మనుబోతుల గడ్డ గ్రామానికి చెందిన పోలే పొంగు పూలమ్మ కొద్ది రోజుల క్రితం మరణించారు. బాధిత కుటుంబానికి గోవిందు కుమారస్వామి 25 కేజీల బియ్యం తో పాటు 2 వేల రూపాయలు అర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి మేకల వరదయ్య , మనుబోతుల గడ్డ గ్రామ కాంగ్రెస్ ఐ పార్టీ ఉపాధ్యక్షులు మంచే బాలరాజు ,ఒకటవ వార్డు మెంబర్ ఆబోతు రవి కుమార్ , ఎస్.కె కరీం పాషా, ఆబర్ల రాజన్న, వేల్పుల కృష్ణ, పాస్టర్ మల్లెపాక తిమోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలి.. ఉపాధ్యాయ సమస్యలు తీర్చాలి : టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి గర్జన

**నమస్తే భారత్:టేకులపల్లి:ఫిబ్రవరి,8**
రాష్ట్రంలోని లక్షలాది మంది ఉపాధ్యాయులు,ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న ఉదాసీన వైఖరిని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా,ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని ఆయన మండిపడ్డారు. ఆదివారం బొమ్మనపల్లిలో జరిగిన సంఘ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. పీఆర్సీ అమలులో ఎందుకీ తాత్సారం? ఉద్యోగుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లుతోందని చావ రవి ఆవేదన వ్యక్తం చేశారు."పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకోవాలి. సంఘాలతో చర్చలు జరిపి,2023 జూలై 1 నుండి అమలులోకి వచ్చేలా సమంజసమైన ఫిట్మెంట్‌ను ప్రకటించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే కాలయాపన జరిగిందని,ఇకనైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని స్పష్టం చేశారు. కాగితాలకే పరిమితమైన హెల్త్ కార్డులురాష్ట్రంలో హెల్త్ కార్డుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని చావ రవి విమర్శించారు. అన్ని యాజమాన్యాల కింద పనిచేస్తున్న ఉపాధ్యాయులకు,ఉద్యోగులకు తక్షణమే నగదు రహిత వైద్యం అందించాలన్నారు. కార్పొరేట్ ఆస్పత్రులు కార్డులను నిరాకరిస్తుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోందని, ఉద్యోగుల ఆరోగ్య భద్రతను గాలికి వదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు..ఆర్థిక ఇబ్బందులు
2024 మార్చి నుండి పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇంకా అందలేదని,పెండింగ్ బిల్లులు,డీఏ వాయిదాల విడుదల విషయంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. ఆర్థిక అవసరాల కోసం ఉపాధ్యాయులు అప్పుల పాలు కావాల్సిన పరిస్థితి నెలకొందని



ఆయన వాపోయారు. విద్యాశాఖలో సంక్షోభం - సర్వీసు రూల్స్ డిమాండ్రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సిహెచ్ దుర్గా భవాని మాట్లాడుతూ,విద్యాశాఖలో పర్యవేక్షణ వ్యవస్థ కుప్పకూలిందని ఆందోళన వ్యక్తం చేశారు.సర్వీసు నిబంధనలు 2018 రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా వెంటనే ఉపాధ్యాయ సర్వీసు నిబంధనలను రూపొందించాలి. ఖాళీగా ఉన్న డీఈఓ,డిప్యూటీ ఈఓ,ఎంఈఓ పోస్టులను వెంటనే పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలి. అప్పుడే విద్యాశాఖలో పాలన సజావుగా సాగుతుందని ఆమె పేర్కొన్నారు. టెట్ మినహాయింపుపై పోరాటం
ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని వారు తప్పుబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని,అర్హత మార్కులను తగ్గించి సీనియర్ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. హాజరైన ప్రముఖులుఈ సమావేశంలో ఇటీవల మరణించిన సంఘ నాయకులు బొర్రా రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించి,సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.రాజు,రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.వెంకటేశ్వర్లు,బి.కిషోర్ సింగ్,జిల్లా కార్యదర్శి ఎం.పద్మారాణి,ఆడిట్ కమిటీ సభ్యులు వీరన్న,టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మణ్,మంజీలాల్,సత్యశ్రీ, భానుప్రియ,నాగమణి,మాన్ సింగ్,రాంచందర్,కె.రాణి,అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐటీడీఏ, పిఓ కుమారుడి అన్న ప్రసన్న వేడుకలు



**నమస్తే భారత్: భద్రాది కొత్తగూడెం** మా జేష్ట పుత్రుడు అద్రుత్ ఆవన్ అన్నప్రాసన శ్రీ సీతారామ చంద్రస్వామి సన్నిధిలో నిర్వహించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆదివారం నాడు ఐ టి డి ఏ,, పీవో రాహుల్, మనిషా రాహుల్ దంపతులు తన కుమారుడి అన్నప్రాసన చేయించడానికి దేవస్థానానికి వచ్చిన పిఓ దంపతులకు దేవస్థానం పర్యవేక్షకుడు అర్చక స్వాములు ఘనంగా స్వాగతం పలికి వరి వట్టం అందజేసి ఆశీర్వచనాలతో ఘనంగా అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నప్రాసన కార్యక్రమం కాగానే పిఓ దంపతుల చేత గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, లక్ష్మీ తాయారామ్మ వారిని, శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పిఓ మాట్లాడుతూ శ్రీ సీతారామ. చంద్రస్వామి కొలువై ఉన్న భద్రాచలంలో తన కుమారునికి అన్నప్రాసన కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు సతీమణి ప్రవీణ, డాక్టర్ రేపాక సాత్విక, మాధవి అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి మాత నదిహారతి పురోహితుల మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవం: ఈవో దామోదర్ రావు

**నమస్తే భారత్: భద్రాది కొత్తగూడెం** భాను సప్తమి పర్వదినం రోజు సూర్య భగవానుడికి ప్రీతిపాత్రమైన దినమును పురస్కరించుకొని భక్తుల కోలహాలం జై జై దానాలతో భద్రాచలం గోదావరి మాత నదిహారతి పురోహితుల మంత్రోచ్ఛారణలతో అంగరంగ వైభవంగా జరిగిందని దేవస్థానం ఈవో దామోదర్ రావు అన్నారు. ఆదివారం నాడు శ్రీ సీతారామ చంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి కరకట్ట ప్రదేశాలలో జరిగిన నదీహారతి కార్యక్రమములో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున ఆయన సూచనల మేరకు నదీ హారతి కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి ఉదయం దయనందన కార్యక్రమాలు ముగించుకొని వీలును బట్టి గంగా స్నానం ఆచరించి సూర్య భగవానునికి నమస్కరించి, అనంతరం ఇంట్లో పూజా కార్యక్రమాలు చేసుకుంటారని అన్నారు. ఈ రోజు నదిహారతికి ఒక విశిష్టత ఉందని, భాను సప్తమి పర్వదినం సూర్య భగవానుడికి అతి ప్రీతిపాత్రమైన రోజున శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి తీరంలో సాయంత్రం ఐదు గంటలకు భద్రాచలంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ చిన్నారులతో ప్రత్యేక భజన కార్యక్రమం మరియు భక్తి గీతాలతో భక్తుల జై శ్రీ రామాయన మహా అని శ్రీరామ స్మరణతో గోదావరి నదికి భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామ వజ్జల రవికుమార్ ఆధ్వర్యంలో గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని అన్నారు. అనంతరం పురోహితులు గోదావరి హారతి విశేషాలను ముందుగా వినిపించి, గణపతి పూజ, జైశ్రీరామ్ అలంకారంలో 108 ప్రమిదలతో దీపోత్సవం భక్తులనే స్రుశింప చేసి పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారని, పురోహితులు శ్రీరామ అష్టోత్తరం పటిస్తుండగా ఓం శ్రీ రామాయన మహా అంటూ108 సార్లు భక్తులచే శ్రీరామ నామ భజన అనంతరం ముందుగా సీతారామచంద్రస్వామి వారికి12 సార్లు హారతి ఇచ్చిన ఆనంతరం గోదావరి నదికి 21 సార్లు హారతిఇవ్వడం జరిగిందని, లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహాత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక





సంఖ్యలో పాల్గొని, రామాను గ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారని ఆయన అన్నారుఅనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి, భద్రాచలం శ్రీ పి వి ఎస్ ఎన్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం, నైవేద్యం, శనగలు భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి బట్టల షాప్ అసోసియేషన్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, జిపిఈఓ శ్రీనివాసరావు, పురోహితులు సురేష్ వర్మ, పవన్ కుమార్ వర్మ, అశోక్ కుమార్, కృష్ణమాచార్య, కారంబరీ కృష్ణ శర్మ, రామాచార్యులు, తేజ, సామెతి శేషాచార్యులు, స్వచ్ఛంద సంస్థలు, భద్రాద్రి కా మహారాజు ప్రతినిధులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న అభ్యర్థిని పానుగోతు రాములు ను గెలిపించాలి.

**- డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్**



**మహబూబాబాద్ మరిపెడ** మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన 03వ వార్డు ప్రచార కార్యక్రమంలో ప్రభుత్వ విప్. డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అభ్యర్థిని పానుగోతు రాములును కి ప్రజలందరూ మద్దతు తెలుపుతూ ఘన విజయం అందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయని పేర్కొన్నారు. 03వాడ్డు అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో , కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, పెద్ద సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు కేరాఫ్ ఇండియన్ హెడ్స్ పాఠశాల

- క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకే చెస్ చదరంగం టోర్నమెంట్ నిర్వహించాం
- ఇండియన్ హైడ్స్ పాఠశాల చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయణి విద్యార్థుల్లో క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలి.
- చదరంగం మాస్టర్ వాన రాసి జగన్ సూచన









**నమస్తే భారత్ షాద్ నగర్ ఫిబ్రవరి08:** విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ఇండియన్ హెడ్స్ పాఠశాల మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది.పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన చదరంగం (చెస్) టోర్నమెంట్ విద్యార్థుల్లో దాగి ఉన్న మేధస్సును వెలికితీసే వేదికగా నిలిచింది.పాఠశాల ఛైర్మెన్ భువనేశ్వర్ ,ద్రాక్షాయణి , మేనేజింగ్ డైరెక్టర్ సజ్జల మహేశ్వర్, విశ్వేశ్వర్, జగదీశ్వర్ అధ్యక్షతనతో చదరంగం టోర్నమెంట్ నిర్వహించారు.ప్రిన్సిపాల్ సునీతఅధ్యక్షతన వహించారు. మండల విద్యా అధికారి (ఎంఈఓ) మనోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అండర్--8 నుంచి అండర్--16 వయస్సు గల దాదాపు 120 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొని ఉత్సాహంగా తలపడ్డారు. ప్రతి మ్యాచ్‌లో తెలివితేటలు, వ్యూహాత్మక ఆలోచన, ఏకాగ్రతతో ఆడుతూ చిన్నారులు తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థుల ఆటతీరును చూసి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. చదరంగం వంటి మేధో క్రీడలు పిల్లల్లో ఆలోచనా శక్తి, నిర్ణయ సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందిస్తాయని చెస్ మాస్టర్ వాన రాసి జగన్ సూచించారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ విశ్వేశ్వర్ మాట్లాడుతూ...క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకే చదరంగం టోర్నమెంట్ నిర్వహించాం. విద్యతో పాటు క్రీడల్లోనూ పిల్లలు రాణిస్తేనే వారి భవిష్యత్ బలపడుతుంది. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి మా లక్ష్యం అని తెలిపారు. ఎంఈఓ మనోహర్ మాట్లాడుతూ...పాఠశాల చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు, ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో పోటీ భావనను పెంపొందిస్తాయని అన్నారు. చదరంగం క్రీడాతో ఆలోచనఆత్మక నిర్ణయాలు, మేధాశక్తి పెంపొందుతుందని, విద్యార్థులకు ఒత్తిడికి గురి కాకుండా చదరంగం మేలు చేస్తుందని గుర్తు చేశారు.పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు ట్రోఫీలు, ప్రశంస పత్రాలు అందజేసి సత్కరించారు.విజేతలను అభినందిస్తూ పాఠశాల నిర్వాహకులు మరింత ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు.విద్యా రంగంలోనే కాక క్రీడారంగంలోనూ ప్రతిభకు కేరాఫ్ అడ్రస్‌గా ఇండియన్ హెడ్స్ పాఠశాల నిలుస్తోందని తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో భారీ స్కాం.. రూ. 270 కోట్ల మోసం




**హైదరాబాద్, ఫిబ్రవరి 8 :** కూకట్‌పల్లిలో రియల్ ఎస్టేట్ పేరుతో పలువురు బాధితులను వైట్ వాటర్ కన్‌స్ట్రక్షన్ సంస్థ మోసం చేసింది. బాధితులు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లోని ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యూ) అధికారులకి ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదుతో ఈ సంస్థపై అధికారులు కేసు నమోదు చేశారు.పోలీసుల చర్యలు..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి వై జంక్షన్ సమీపంలో వైట్ వాటర్స్ పేరుతో అపార్ట్‌మెంట్ ప్రాజెక్ట్‌ను చేపట్టిన ఈ సంస్థ, వందలాది మంది కొనుగోలుదారులను నిలువునా ముంచింది. సుమారు 500 మంది కస్టమర్ల నుంచి దాదాపు రూ. 270 కోట్లు వసూలు చేసినట్లు బాధితులు ఫిర్యాదు చేశారు. పదేళ్ళుగా ఈ ప్రాజెక్ట్ పేరుతో డబ్బు వసూలు చేశారని ఫిర్యాదులో తెలిపారు.న్యాయం చేయాలి. .బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వైట్ వాటర్ కన్‌స్ట్రక్షన్ యజమాని అజయ్‌పై సైబరాబాద్ ఈఓ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జీవిత కాల కష్టాన్ని ప్లాట్ల కోసం పెట్టుబడిగా పెట్టామని తమకు న్యాయం చేయాలని, నింకఠినంగా శిక్షించి తమ డబ్బును తిరిగి ఇప్పించాలని బాధితులు కోరుతున్నారు. ఇలాంటి మోసాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎంఈవోల తీరుపై కలెక్టర్ ఆగ్రహం స్కాలర్‌షిప్ దరఖాస్తుల జాప్యంపై 22 మందికి నోటీసులు



**రామగిరి :** ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్పుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయడంలో జిల్లా విద్యాశాఖ నిర్లక్ష్యంపై నల్గొండ కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ( తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వాస్తవానికి లక్ష్యాన్ని జనవరి 30తో పూర్తి చేయాల్సి ఉండగా జిల్లాలో 22 మంది మండల విద్యాధికారులు పూర్తి చేయకపోవడంపై స్పందించిన కలెక్టర్ వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.జిల్లావ్యాప్తంగా షోకాజ్ నోటీసులు అందుకున్న ఎంఈవోలు 3,122 మంది విద్యార్థుల దరఖాస్తులను జనవరి 30లోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉండగా 2,320 మాత్రమే పూర్తి చేశారు. దీంతో, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ఉద్దేశించిన సంక్షేమ పథకాల గడువులను పాటించడంలో విఫలమైనందుకు జిల్లా కలెక్టర్ ఈనెల 6న షోకాజ్ నోటీసులు జారీ చేశారు.ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ బయటికి పోకుండా ఇచ్చినప్పటికీ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రోజుల్లో సంతృప్తికరమైన వివరణలు సమర్పించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత నెలలో జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ జనవరి 30వ తేదీ గడువుగా నిర్ణయించారు. అయితే క్షేత్రస్థాయిలో దానిని పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తుంది.

# స్వగ్రామానికి మావోయిస్టు చందర్ మృతదేహం కన్నీటి పర్యంతమైన ఇస్రోజీవాడి



**కామారెడ్డి, ఫిబ్రవరి 8:** మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టు నేత లోకోటి చందర్ అలియాస్ స్వామి మృతదేహం (ఆదివారం) ఆయన స్వగ్రామమైన తెలంగాణ రాష్ట్రంలోని కామారెడ్డి మండలం ఇస్రోజీవాడికి చేరుకుంది. చందర్ మృతదేహాన్ని చూడగానే కుటుంబసభ్యులు, గ్రామస్థులు కన్నీరుమున్నీరయ్యారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.నివాళుర్పించిన పౌరహక్కుల సంఘాల నేతలుచందర్ అంత్యక్రియల నేపథ్యంలో వివిధ జిల్లాల నుంచి పౌరహక్కుల సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ఇస్రోజీవాడికి తరలివచ్చారు. చందర్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దశాబ్దాలుగా ప్రజా సమస్యల కోసం పోరాడిన వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు.'ఆపరేషన్ కగార్' నిలిపివేయాలిఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం నేతలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. గడ్చిరోలిలో జరిగిన ఏడుగురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్ పూర్తిగా బూటకమని వారు ఆరోపించారు. ఈ ఘటనపై తక్షణమే ఉన్నత స్థాయి న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అడవి బిడ్డలను, విప్లవకారులను లక్ష్యంగా చేసుకుని నిర్వహిస్తున్న'ఆపరేషన్ కగార్'ను తక్షణమే నిలిపివేయాలని నినదించారు.ప్రభుత్వాలు తుపాకీ గుళ్లతో సమస్యలను పరిష్కరించలేవని, నిర్బంధాలను ఆపాలని ఈ సందర్భంగా నేతలు డిమాండ్ చేశారు. భారీగా తరలివచ్చిన జనం మధ్య మావోయిస్టు చందర్ అంత్యక్రియలు నిర్వహించారు.

# ఇల్లెందు మున్సిపాలిటీ అభివృద్ధి ఘనత కేసీఆర్‌దే




**ఇల్లెందు, ఫిబ్రవరి 8:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులను చూసి మళ్లీ కేసీఆర్ సీఎం కావాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ నేతలు భారీగా బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారు.ఇల్లెందులో కాంగ్రెస్ పార్టీ నుండి పలు కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం ఇల్లెందు మున్సిపాలిటీ పరిధి 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి సీనియర్ నాయకులు ఔజర్ లోద్, రాంగోపాల్, అరుణ ఆధ్వర్యంలో 30 కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే నలుగురు అనుచరులు అనేక దౌర్జన్యాలకు, దందాలకు పాల్పడి ప్రజలను భయభంతులకు గురి చేస్తున్నారని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ బీఆర్ఎస్ పార్టీ, మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఇల్లెందును అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మా హయాంలో మంజూరైన పనులు చేసిన అభివృద్ధిని ప్రస్తుతం ఎమ్మెల్యే తాను చేసినట్టుగా చెప్పుకుంటున్నారని.. ఇల్లెందు మున్సిపాలిటీని 350 కోట్లతో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్‌దేనని అన్నారు.మా హయాంలో ఇల్లెందు బస్ డిపో, పట్టణంలో రోడ్ల విస్తీర్ణం, సీసీ రోడ్లు, వంద పడకల ఆస్పత్రి, పట్టణ ప్రగతి కింద పల్లె ప్రకృతి వనాలు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నిలిచి ఇల్లెందుకు నీటి సమస్యను శాశ్వతంగా తీర్చమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చి రెండు సంవత్సరాలైనా ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని.. మేము మంజూరు చేసిన పనులనే వారు శంకుస్థాపన చేస్తూ చేసినట్లు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు.

# కాంగ్రెస్‌కు మళ్లీ ఓటేస్తే దొంగ చేతికి తాళం ఇచ్చినట్టే



**సూర్యాపేట జిల్లా, ఫిబ్రవరి 08 :** బీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం వాడవాడల జోరుగా కొనసాగుతోంది. సూర్యాపేటలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో జనాలు గులాబీ దండుకు బ్రహ్మరథం పడుతున్నారు. మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదివారం పట్టణంలోని పలు వార్డుల్లో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అడుగడుగునా మంగళహారతులతో స్వాగతం పలికి మహిళలు, యువత, బీఆర్ఎస్ శ్రేణులు మద్దతు ప్రకటిస్తున్నారు.ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని నమ్మితే రెండేళ్లలో అభివృద్ధి శూన్యం.. అడ్డగోలుగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చిండ్రు.. కేసీఆర్ ఇచ్చినయే కోతలు పెడుతున్నరు తప్ప కొత్తగా ఏమన్నా ఇచ్చిండ్రా.. ? అని ప్రశ్నించారు. రూ.2 వేల పెన్షన్ రూ.4 వేలు చేస్తామన్నారు .మహిళలకు రూ.2500, ఆడపిల్లలకు స్కూటీలన్నరు. ప్రతీ విద్యార్థి చదువుకు అకౌంట్లో రూ.5 లక్షలు పడ్డాయా..? జాబ్ క్యాలెండరుతో మొదటి ఏడాదే రెండు లక్షల ఉద్యోగాలు అన్నరు. .రూ.10 వేలు రైతుబంధు రూ.15 వేలకు పెంచుతామన్నరు.రైతు బీమా, సన్నోడ్లకు బోనస్ విషయంలోనూ రైతులకు మొండిచెయ్యే..ఆడపిల్ల పెండ్లికి కేసీఆర్ ఇచ్చిన లక్ష తప్ప..ʼలం బంగారం ఇయ్యకనే పాయె..ఇలా కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాల ప్రజలను మోసం చేసింది..రెండేళ్లుగా తట్టెడు మట్టిపొయ్యని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లడుగుతుందన్నారు.కాంగ్రెసోళ్లు ఏం సాధించారని ఓట్లడుగుతున్నారో నిలదీయండి..వాళ్లు రెండేళ్లలో పెంచి పోషించినవి ఏమిటో మీ అందరికి తెలిసిందే..కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే అవినీతి పెరిగింది తప్ప.. రాష్ట్రానికి ఒరిగిందేమి లేదు..కాంగ్రెస్‌కు మళ్లీ ఓటేస్తే దొంగ చేతికి తాళం ఇచ్చినట్టేనన్నారు జగదీష్ రెడ్డి.పదేండ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్దే మీ కండ్ల ముందు కనబడుతుంది..అందుకే అభివృద్ధికి చిరునామాగా ఉన్న కారు గుర్తుకు ఓటెయ్యండి. అన్నివార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండని జగదీష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో మాజీ ఎంపీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ట్రైకార్ చైర్మన్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి రాంచందర్ నాయక్ పాల్గొన్నారు.

# పాడి గేదెల పేరుతో భారీ మోసం పశువులను ఇంటికే పంపిస్తామంటూ



**కామారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 8 :** కామారెడ్డి జిల్లాలో పాడి గేదెల పేరుతో భారీ సైబర్ మోసంజరిగింది. దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామానికి చెందిన చాకలి రమేశ్ అనే రైతు నుంచి సైబర్ కేటుగాళ్లు రూ.8.84 లక్షలు కాజేశారు..యూట్యూబ్ రీల్స్ ద్వారా మోసం.రైతు రమేశ్ యూట్యూబ్‌లో రీల్స్ చూస్తున్న సమయంలో, తక్కువ ధరకు పాడి గేదెలను హోమ్ డెలివరీ చేస్తామంటూ ఓ పోస్ట్ కనిపించింది. ఆ పోస్ట్‌లో ఉన్న సెల్ నెంబర్‌కు కాల్ చేయగా, అవతలి వ్యక్తులు నమ్మకంగా మాట్లాడి డీల్ ఖరారు చేసినట్లు సమాచారం.లింక్ పంపిన కేటుగాళ్లుపాడి గేదెలను హోమ్ డెలివరీ చేయడం కోసం ఆన్‌లైన్‌లో డబ్బులు పంపాలని సదరు రైతుకు ఓ లింక్‌ను పంపించారు. వారి మాటలు నమ్మిన రైతు రమేశ్.. విడతలవారీగా మొత్తం రూ.8.84 లక్షలు పంపించాడు. డబ్బులు పంపిన తర్వాత కూడా పాడి గేదెలు హోమ్ డెలివరీ కాకపోవడంతో రైతు రమేశ్ అవతలి వ్యక్తికి ఫోన్ చేశాడు. ఫోన్ స్విచ్ఛాఫ్ అని రావడంతో మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించాడు.

# ఇందిరమ్మ ఇళ్లు డిప్యూటీ సీఎం కీలక ప్రకటన



**హైదరాబాద్, ఫిబ్రవరి 08** ఇళ్లు లేని పేదలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుభవార్త చెప్పారు. తెలంగాణలో త్వరలోనే మున్సిపాలిటీలలోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. స్థలం ఉన్న లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు, స్థలం లేనివారికి జీ ప్లస్ 2 తరహాలో నివాసాలు నిర్మించి ఇస్తామని డిప్యూటీ సీఎం వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని అన్ని వర్గాల సంక్షేమం, అభ్యున్నతి కోసం పనిచేస్తోందన్న ఆయన.. రాష్ట్రాభివృద్ధే తమ ధ్యేయమన్నారు.మరోవైపు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అయితే సగానికి పైగా జిల్లాలలో నిర్మాణ పనులు మందకొడిగా జరుగుతున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇళ్లలో 53 శాతం మాత్రమే పురోగతిలో ఉన్నాయని లెక్కలు చెప్తున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో ఏప్రిల్ నుంచి మళ్లీ నియోజకవర్గానికి 3500 ఇళ్లను కేటాయిస్తున్నారు. మరోవైపు 2025-26 ఆర్థిక సంవత్సరంలో హైదరాబాద్‌ని మినహాయించి తెలంగాణ వ్యాప్తంగా 3,69,014 ఇళ్లను కేటాయించారు. ఇందులో రెండున్నర లక్షల ఇళ్ల గ్రౌండింగ్ పూర్తైంది.మిగతా ఇళ్లు వివిధ దశలలో ఉన్నాయి.మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం.. ఇళ్లు కట్టుకుంటున్న లబ్ధిదారులకు ఇప్పటి వరకూ 4 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులను విడుదల చేసింది. తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ నుంచి ఈ నిధులు విడుదల చేస్తున్నారు. అయితే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నప్పటికీ చాలా మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణంలో ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక కొరత కూడా ఇందుకు కారణంగా తెలుస్తోంది. అలాగే ఇటుక, ఉక్కు, సిమెంట్ ధరలు పెరగటం కూడా ఓ కారణంగా భావిస్తున్నారు. కొన్ని ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులో పలు సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. ఈ కారణాలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఆశించినంత వేగంగా జరగడం లేదని తెలుస్తోంది.

మల్కాజిగిరి

Volume : 1
Issue No : 1

సోమవారం,
ఫిబ్రవరి 09, 2026

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అన్నట్టుంది పరిగి ఎమ్మెల్యే తీరు

- కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బీజాపూర్ హై రోడ్డు నిర్మాణం
- వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు
- నరేంద్ర మోడీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం
- మీడియా సమావేశంలో మారుతి కిరణ్ ఖునేటి



**పరిగి ఫిబ్రవరి :** నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని అబద్దాలు మాట్లాడుతూ...తప్పుడు ప్రచారం చేసుకుంటూ సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అన్నట్టు వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తీరు పై మండిపడ్డ బిజెపి నాయకులు, ఆదివారం పరిగి పట్టణందలోని మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ముకుందా జోష్ణ నాగేశ్వర్, నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు, పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి, లు మాట్లాడుతూ...గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే కేంద్ర ప్రభుత్వం అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ మీదగా ఫోర్ లైన్ల రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగింది. కానీ పర్యావరణం దృష్ట్యా వేసిన కేసు వలన రోడ్డు నిర్మాణ పనులు ఆగిపోయాయి మొన్న జరిగిన ఆర్టీసీ బస్సు రోడ్డు ప్రమాదం కారణంగా అట్టి కేసును కొట్టు వేసి రోడ్డు నిర్మాణానికి కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో తిరిగి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. కానీ ఇక్కడి స్థానిక పరిగి ఎమ్మెల్యే మాత్రం మా ప్రభుత్వమే నిధులు కేటాయించి నిర్మాణం చేపడుతుంది. అని డప్పు కొట్టుకోవడం సరైన పద్ధతి కాదని ప్రహ్లాద్ రావు, అన్నారు. పరిగి ఎమ్మెల్యేగా ఎన్నుకోబడినప్పటి నుండి పరిగి నియోజకవర్గంలో ఏ కార్యక్రమానికి హాజరైన అబద్ధాలు మాట్లాడడం తప్ప ఎక్కడ కూడా నిజాలు మాట్లాడడం లేదని ఆయన మండిపడ్డారు. హైదరాబాద్, నుండి పరిగి, కి వస్తూ పోతూ బీజాపూర్ హైవే రోడ్డు నిర్మాణ పనుల దగ్గరికి వెళ్లి జెసిబి ఎక్కి వీడియోలు తీయించుకొని సోషల్ మీడియాలో సోకులు పడడం తప్ప రోడ్డు నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మానుకొని బీజాపూర్ హైవే రోడ్డు నిర్మాణం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని ఎమ్మెల్యే ఒప్పుకోవాలన్నారు.

గత 12 సంవత్సరాలుగా పట్టణాలు, గ్రామాలు, అభివృద్ధి చెందు తున్నాయి అంటే కేంద్ర ప్రభుత్వ నిధులతోనేనని ప్రజలు ప్రజలు తెలుసుకోవాలన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పరిగిలో రామ్మోహన్ రెడ్డి అబద్ధాలు చెప్పుకోవడం అవినీతి అక్రమాలకు పాల్పడడం తప్ప వాళ్ళు చేసింది ఏమీ లేదన్నారు. వాళ్లు చేసింది ఏ దైనా ఉందా అంటే ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెటడం ఆరు గ్యారంటీల పేరుతో అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజల ను మోసం చేసి తప్పుదోవ పట్టించడమేనని ప్రహ్లాద్ రావు, అన్నారు.

**- పార్టీలకు అతీతంగా కేంద్ర నిధులతో గ్రామాల అభివృద్ధి - మారుతి కిరణ్**

పార్టీలకు అతీతంగా నిధులు కేటాయిస్తూ గ్రామాలు పట్టణాల అభివృద్ధికి కృషి చేస్తున్నది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని మారుతి కిరణ్ బూనేటి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే బీసీలకు తీరని అన్యాయం చేశారు. కౌన్సిలర్ టికెట్స్ బీసీలకు కాకుండా ఇతరులకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారంటూ ఆయన అన్నారు. బీసీలకు అన్యాయం చేస్తూనే అన్ని విధాల న్యాయం చేస్తున్నాం అంటూ ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలు అబద్ధపు ప్రచారాలు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో పరిగి, లో డ్రగ్స్ మాఫియా అక్రమాలు అవినీతి పెరిగిపోయాయన్నారు. రేవంత్ రెడ్డి రాష్ట్రానికి మీరేమైనా చేశారా అంటే ఏమీ లేదు అది గుండు సున్నా తప్ప.. మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా బహిరంగ సభ పెట్టి కాదనడం ఇక్కడి ఎమ్మెల్యే, కే చెల్లుతుంది అన్నారు. ఓటమి భయంతోనే పరిగిలో సీఎం సభ పెట్టారని అర్థమైంది ఇక మీరు ఏమి చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. కేంద్రం నిధులతో అభివృద్ధి జరుగుతుంటే రాష్ట్ర నిధులను చెప్పుకోవడం ఒక్క కాంగ్రెస్ నాయకులకే చెల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కేవీస్ ట్రస్ట్ చైర్మన్ కే శరత్ కుమార్ రెడ్డి, చైర్మన్ అభ్యర్థి ముకుంద జోష్ణ నాగేశ్వర్, ఆయా మండలాల అధ్యక్షులు అనసూయ శ్యాంసుందర్, మల్లేష్, గుడాల వెంకటేష్, పరిగి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, రాములు యాదవ్, కాటన్ పల్లి అంజయ్య, పెంటయ్య గుప్తా, మేకల యాదయ్య, మహిపాల్, కేశవులు, నర్సింలు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసే సమీనా తాహెర్ అలీ, కి ఓటు వేసి గెలిపించండి



**- ఖాన్ కాలనీ ఎన్నికల ప్రచారంలో కొప్పుల ప్రతిమ రెడ్డి**

**పరిగి ఫిబ్రవరి 9 :** నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ.. అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టండి మీ వార్డు మరింత అభివృద్ధి చెందుతుంది. కొప్పుల ప్రతిమ రెడ్డి, మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సమీనా మీర్ తాహెర్ అలీ, కి మద్దతుగా 13 వ వార్డు ఖాన్ కాలనీ, లో పార్టీ నాయకులు, మహిళలతో కలిసి గడపగడపకు తిరుగుతూ.. కారు గుర్తుకు ఓటు వేసి సమీనా మీర్ తాహెర్ అలీ, ని గెలిపించాలని వార్డు ప్రజలను కోరుతూ.. ఎన్నికల ప్రచారం నిర్వహించిన పరిగి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు సతీమణి కొప్పుల ప్రతిమ మహేష్ రెడ్డి, అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రతిమ రెడ్డి, మాట్లాడుతూ. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో తెచ్చిన మార్పులను ప్రజలకు గుర్తు చేశారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పనిచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం అందిం చిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు మర్చి పోలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ హామీలతో కాలం గడుపుతోందని విమర్శించారు. ప్రజల సమస్య లను పట్టించుకోకుండా మాటలతో మాత్రమే పాలన కొనసాగిస్తున్న ఈ ప్రభుత్వానికి మళ్లీ ఓటు ద్వారా కాంగ్రెస్, కు తగిన గుణ పాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి రావాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించే బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్ లో ప్రతిమ రెడ్డి ఇంటింటి ప్రచారం

**- బిఆర్ఎస్ అభ్యర్థి చంద్రకళ భాస్కర్ గెలుపు కోసం విస్తృత ప్రచారం**





**పరిగి ఫిబ్రవరి 9 :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి శివనోళ్ల చంద్రకళ భాస్కర్, కు మద్దతుగా 4 వ వార్డు మల్కాపూర్, లో పార్టీ నాయకులు, మహిళలతో కలిసి గడపగ డపకు తిరుగుతూ.. కారు గుర్తుకు ఓటు వేసి చంద్రకళ భాస్కర్, ను గెలిపించాలని వార్డు ప్రజలను కోరుతూ.. ఎన్నికల ప్రచారం నిర్వహించిన పరిగి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు సతీమణి కొప్పుల ప్రతిమ మహేష్ రెడ్డి, అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రతిమ రెడ్డి, మాట్లాడుతూ. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో తెచ్చిన మార్పులను ప్రజలకు గుర్తు చేశారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పనిచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు. ప్రస్తుత కాం గ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ హామీలతో కాలం గడుపుతోందని విమర్శించారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా మాటలతో మాత్రమే పాలన కొనసాగిస్తున్న ఈ ప్రభుత్వానికి మళ్లీ ఓటు ద్వారా కాంగ్రెస్, కు తగిన గుణ పాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి రావాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమ స్యలు పరిష్కరించే బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలని ఆమె కోరారు. అనంతరం 4వ వార్డులో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆ వార్డులో గతంలో జరిగిన అభివృద్ధిని ప్రతిమ రెడ్డి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన కావలి ప్రవీణ్ ముదిరాజ్



**పరిగి ఫిబ్రవరి 9 :** పరిధిలో టిఆర్ఎస్లోకి పెరుగుతున్న వలసలు ఆదివారం భారతీయ జనతా పార్టీ యువ నాయకులు, కావలి ప్రవీణ్ కుమార్, బీజేపీ కి గుడ్ బాయ్ చెప్పి పరిగి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి సమ క్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ప్రవీణ్ కు మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీ లోకి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడు తూ....బిఆర్ఎస్ పార్టీని నమ్మి పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటానన్నారు. ప్రవీణ్ లాంటి యువత బిఆర్ఎస్ పార్టీలో ఉంటేనే వారికి తగిన న్యాయం దక్కుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. బీజేపీ లో నాయకత్వ లోపం, సముచిత స్థానం దక్కక పార్టీ నీ వీడినట్లు తెలి పారు. బీజేపీ పార్టీలో కష్టపడ్డ వారికి సరైన గుర్తింపు లేదని, కొత్తగా వచ్చిన వారికి ప్రాధా న్యత ఇస్తున్నారని తెలిపారు. యువత రాజకీ యంగా ఎదగాలంటే బిఆర్ఎస్ తోనే సాధ్యమ న్నారు. ఈ కార్యక్రమంలో ఆరవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వారాల రవీంద్ర, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలు కొండత..అమలు రవ్వంత కేటీఆర్

**- ప్రజాసేవకు అంకితమైన తాండూరు బిడ్డ పైలెట్ రోహిత్ రెడ్డి**
**- కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి**
**- తాండూర్ రోడ్ షోలో కాంగ్రెస్ పై వరుచుకుపడ్డ కేటీఆర్**





**తాండూర్ ఫిబ్రవరి 9 :** తాండూర్ మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తాండూర్, లో బీఆర్ఎస్ పార్టీ దూకుడు పెంచింది. ప్రచారంలో భాగంగా ఆదివారం తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, బీఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పట్లోళ్ల నర్సింలు, ఆధ్వ ర్యంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, తో రోడ్ షో, అనంతరం ఇందిరా చౌరస్తాలో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ..... గత రెండేళ్ల క్రితం ఆరు గ్యారెంటీ పథకాలు అమలు అవుతాయని ఆశతో ఒక్క ఓటు వేసి ఐదేళ్లు శిక్ష అనుభవిస్తున్నారని అన్నారు. ఒక్కసారి మోసంపోతే తప్పిదం అంటారు, రెండోసారి మోసం పోతే తెలివి తక్కువ దద్దమ్మలు అంటారు అని గుర్తు చేశారు. రెండేళ్ల క్రితమే మోసపోయాం మళ్లీ ఇప్పుడు మోసపోకుండా తెలివి ప్రదర్శిస్తూ ముళ్ళును ,ముళ్ళు తోనే తీయాలని సామెత ఎలా ఉందో, మోసమును, మోసంతోనే జయించే అవకాశం మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిం దన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల గురించి ప్రజలు ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసహనంగా వ్యవహ రిస్తున్నా రని అన్నారు. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని కేటీఆర్ స్పష్టం చేశారు. విమర్శలను భరించలేక బూతులు తిట్టడం సరికాదని వ్యాఖ్యానించారు. ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తెలిపారు.

**- ప్రశ్నించినవారిపై అక్రమ కేసులు**

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ప్రజల తరపున మాట్లాడితే అక్రమ కేసులు పెట్టడం కొత్త పాలనకు అలవాటుగా మారిందన్నారు. ఎన్ని కేసులు పెట్టినా తాము భయపడబోమని స్పష్టంగా చెప్పారు. ప్రజల సమస్యలపై పోరాటం కొనసా గిస్తా మని ప్రకటించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం నేరం కాదని, అది ప్రతి పౌరుడి హక్కు అని గుర్తు చేశారు. పోలీసులు సైతం అధికరా పార్టీ నాయకులు చెప్పుడు మాటలు వింటూ పార్టీ నాయ కుల పై బెదిరింపులకు పాల్పడుతున్నారు అలాంటి అధికారులను ఎవరిని వదిలిపెట్టమన్నారు. ప్రతి ఒక్కరినీ గుర్తుపెట్టుకుంటాం వారందరికీ తగిన బుద్ధి చెప్తామన్నారు.

**- బీఆర్ఎస్ కు అభ్యర్థులను గెలిపించండి కేటీఆర్**

ఈనెల 11న నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని తాండూరు పట్టణ ప్రజలను కోరిన కేటీఆర్, తాండూర్ మున్సిపల్ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ కు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గుర్తించాలని అన్నారు. పట్టణాల అభివృద్ధికి బీఆర్ఎస్ కు స్పష్టమైన ప్రణాళిక ఉందని తెలిపారు. ప్రజల మద్దతుతో మునిసిపల్ ఎన్నికల తో పాటు రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో సైతం సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేసిన కేటీఆర్, మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే ఎవరు గుర్తుపెట్టుకోండి మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యధావిధిగా కేసీఆర్ పథకాలు కొనసాగుతాయని కేటీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంచనాలను తలకిందులు చేస్తోన్న బంగారం ధరలు గందరగోళం



జనవరిలో రికార్డు గరిష్ట స్థాయిలను తాకిన తర్వాత బంగారం ధరలు ఒక్కసారిగా తగ్గు ముఖం పట్టాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) విధాన నిర్ణయాలు, మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో అస్థిరత, ప్రపంచ మార్కెట్ పరిణా మాలు.. కొనుగోలు దారులను ఆందోళన కలిగిస్తున్నాయి. అయోమయానికి, గందర గోళానికి దారి తీస్తోన్నాయి. అధిక స్థాయిలలో లాభాల స్వీకరణ కారణంగా ధరలు పడిపోతోండటం కొనాలా? వద్దా అనే డోలాయమాన పరిస్థితులకు తెర తీశాయి.

పెట్టుబడిదారులు దేశీయ విధాన సంకేతాలు, ప్రపంచ మార్కెట్ కదలికల మిశ్రమానికి ప్రతిస్పందించడంతో బంగారం ధరలు హెచ్చుతగ్గులు చూపుతున్నాయి. ఇదే పరిస్థితి మరి కొన్ని రోజుల పాటు కొనసాగుతుందనే అంచనాలు వ్యక్తమౌతోన్నాయి. గత నెలలో బంగారం అపూర్వ స్థాయిలకు చేరిన తర్వాత ధరల్లో ఈ తగ్గుదల కనిపించింది. జనవరి 29న 10 గ్రాముల బంగారం ధర రూ. 1,80,000 ఆల్-టైమ్ గరిష్టానికి చేరుకుంది. ఆ తర్వాత కుప్పకూలింది. ప్రస్తుతం 10 గ్రావ ుల ధర రూ. 1,52,500కి తగ్గింది. ఫ్యూచర్స్ ట్రేడింగ్ రోజువారీ అస్థిరతను చవి చూసింది. శుక్రవారం నాడు, ఆర్‌బీఐ తన పాలసీ రెపో రేటును 5.25 శాతంగా మార్చకుండా ఉంచాలని నిర్ణయించింది. ఆ తర్వాత వీజశ బంగారం ధరలు రూ. 1,55,499.00 వద్ద ముగిసి, రూ. 3,428 (2.25 శాతం) పెరుగుదలను నమోదు చేశాయి. ఆ తర్వాత మళ్లీ తగ్గాయి. ఫ్యూచర్స్ మొదట్లో బలహీనతను ప్రదర్శించినప్పటికీ, సెంట్రల్ బ్యాంక్ పాలసీ స్పష్టత తర్వాత వ్యాపారులు తమ స్థానాలను సర్దు బాటు చేయడంతో ధరలు స్థిరపడ్డాయి.ప్రధాన నగరాల్లో నేటి బంగారం ధరలు (గ్రాముకు)చెన్నై..24 క్యారెట్లు- రూ. 15,731, 22 క్యారెట్లు - రూ. 14,420, 18 క్యారెట్లు - రూ. 12,350ముంబై..24 క్యారెట్లు - రూ. 15,660, 22 క్యారెట్లు- రూ. 14,355, 18 క్యారెట్లు - రూ. 11,745

బెంగళూరు..24 క్యారెట్లు - రూ. 15,660, 22 క్యారెట్లు- రూ. 14,355, 18 క్యారెట్లు - రూ. 11,745హైదరాబాద్..24 క్యారెట్లు - రూ. 15,660, 22 క్యారెట్లు- రూ. 14,355, 18 క్యారెట్లు - రూ. 11,745

విజయవాడ..24 క్యారెట్లు - రూ. 15,660, 22 క్యారెట్లు- రూ. 14,355, 18 క్యారెట్లు - రూ. 11,745విశాఖపట్నం..24 క్యారెట్లు - రూ. 15,660, 22 క్యారెట్లు- రూ. 14,355, 18 క్యారెట్లు - రూ. 11,745

# కాంగ్రెస్ కు ఓటేస్తే కష్టాలు కారుకు ఓటేస్తే అభివృద్ధి

**- అభివృద్ధి చేసేవారికి పట్టం కట్టండి**
**- పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి**







**పరిగి ఫిబ్రవరి 8 :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం పరిగి మున్సిపల్ పరిధిలోని 5 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్తులుర్థులు ఆకారపు గౌతమి రాజు, వారాల రవీంద్ర, లకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటికి తిరిగుతూ ప్రజలను కోరిన పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ....అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు అంటూ ప్రజలకు అడ్డమైన అడ్డుగోలు హామీలు ఇచ్చారు. అందులో అతి ముఖ్యమైనవి మహిళలకు ప్రతి నెల 2500, ఇందిరమ్మ ఇండ్లిస్తమన్నారు. కానీ కాంగ్రెస్ వాళ్ళు మాత్రం కమిషన్లు తీసుకోని ఇల్లు ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకే ఇళ్ళు ఇచ్చింద్రు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండరన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. విద్యార్థులకు 5 లక్షల రూపాయిలు విద్యా భరోసా కార్డు ఇస్తామన్నారు. రెండు వేల ఫించన్ ని నాలుగు వేలు, దివ్యాంగుల ఫించన్ ఆరు వేలు ఇస్తమన్నారు. అవేవి ఇవ్వలేదు రైతులకు చేస్తామన్న రుణ మాఫీ చెయ్యలేదు. రైతు భరోసా రాలే. ఇట్ల జూఠా మాటలతోని గద్దెనిక్కిన కాంగ్రెసొళ్లకు మళ్లా ఎందుకు ఓటెయ్యాలేనో ప్రజలు ఆలోచించాలి. రెండు సంవత్సరాలుగా పరిగి మున్సిపాలిటీ అభివృద్ధిని పట్టించుకోని ఎమ్మెల్యే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన వెంటనే ఏదో ఉద్ధరిస్తాం పట్టణాన్ని అభివృద్ధి చేస్తామంటూ భూమి పూజలు చేస్తూ హడావిడి చేస్తున్నారు. అసలు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రానికి రేవంత్ రెడ్డి, పరిగి, కి ఇక్కడి ఎమ్మెల్యే ఏమైనా చేశారా ప్రజలు గమనిం చాలన్నారు. ఒక్క అవకాశం ఇచ్చిన పాపానికి, ప్రజలు అరిగోస పడుతున్నారు. మళ్లీ ఓట్ల కోసం కాంగ్రెస్ మీ ఇళ్ళ ముందుకు వస్తే ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయి అని నిలదీయండి అంటూ మాజీ ఎమ్మెల్యే ప్రజలను కోరారు. అదే విధంగా రెండో వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన తుమ్మల శ్రీశైలం కు ఓటు వేసి అతని గెలిపిస్తే మీ వాడు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళలు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ (డీ) పార్టీ బలపరుస్తున్న రామగుండం 41 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు ను ఆదరిస్తున్న ప్రజల

**పెద్దపల్లి: ఫిబ్రవరి 8, :**పెద్దపల్లి జిల్లా రామగుండం 41వ డివిజన్ తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ బలపరుస్తున్న రామగుండం 41వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు ను ప్రజలు ఆదరిస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ అన్నారు. డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు ప్రచారానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోలేటి శంకర్ గౌడ్, ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇదునూరి నర్సింగ్ నాయకులు కార్యకర్తల తో కలిసి రామగుండం 41వ డివిజన్లో గడపగడపకు వెళ్లి టెలిఫోన్ గుర్తుకు ఓటు వేసి డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. అనంతరం తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.... వృద్ధులను,మహిళలను,యువతి, యువకులను సబ్బండ వర్గాల ప్రజలను కలిసి డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు టెలిఫోన్



గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించా లని విజ్ఞప్తి చేశామని అన్నారు. ప్రజల నుండి మంచి స్పందన ఉందని అన్నారు. డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు 41 వ డివిజన్ కార్పొరేటర్ గా గెలుపు ఖాయమని అన్నారు. టిఆర్ఎస్ డి పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర నాయకులు నరాల సత్యనారా యణ నాయకత్వంలో టీఆర్ఎస్ డి పార్టీ రామగుండం 41 డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి డాక్టర్ వాసం పల్లి ఆనంద్ బాబును కార్పొరే టర్ గా గెలిపిస్తే 41 వ డివిజన్ అభివృద్ధికై పాటుపడుతూ, అనారోగ్య మెడికల్ కారణంగా ప్రజలకు నిరంతరం ఒక ఎమర్జెన్సీ అంబులెన్స్ ను ఉచితంగా ప్రజల కొరకు డొనేట్ చేస్తామని అన్నారు. నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పనకు పాటుపడు తూ.ప్రభుత్వ ,రుణాలు అందేలా చూస్తామని అన్నారు. ఒంటరి మహిళలకు, వృద్ధాప్య,వితంతు పింఛన్లు, కొత్త రేషన్ కార్డుల కల్పన తో పాటు డివిజన్ ను మెడల్ డివిజన్ గా అభివృద్ధికి పాటుపడతానని రామగుండం 41 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు అన్నారు. ప్రజల సంపూర్ణ మద్దతు టిఆర్ఎస్ (డి) పార్టీ అభ్యర్థి డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబుకు ఉంటుందని ప్రజలు అన్నారని తెలిపారు.ఈ కార్య క్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,మర మళ్ల మల్లయ్య ఉపాధ్యక్షులు,కండె కుమార స్వామి చిలుముల సంతోష్ హర్షవర్ధన్,డివిజన్ మహిళలు యువతి,యువకులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కింగ్ బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకం




**ఓదెల: ఫిబ్రవరి 8** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని గూడెం గ్రామం కు చెందిన ఒజ్జ మల్లేష్ కుమారుడు సిద్దార్థ కిక్ బాక్సింగ్ లో దూసుకెళుతున్నారు. ఫిబ్రవరి 4 నుండి నేటి వరకు ఢిల్లీలో అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలు నిర్వహించారు. అండర్ 12 కాంపిటీషన్స్ లో వివిధ దేశాలతో పోటీపడి బ్రోన్జ్ మెడల్ స్వంతం చేసుకున్నారు. తెలంగాణ అసోసియేషన్ తరుపున ఒక్కడే హాజరై మెడల్ సాధించడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకాలను సాధించారు. అం తర్జాతీయ స్థాయిలో విజయం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పేద వృద్ధురాలైన నారాయణమ్మకు నిత్యవసర సరుకులు పంపిణీ

- భద్రాచలం సఖి మహిళా మండలి సోదరీమణులు

**ఆసిఫాబాద్:ఫిబ్రవరి 8 :**
భద్రాచలం జిల్లా దమ్ము గూడెం మండలం బాకా గ్రామనీకి చెందిననిరుపేద వృద్ధురాలికి సఖి మహిళా మండలి ఆధ్వర్యంలో పండ్లు కూరగాయలు పంపిణీ చేశారు.సఖి మహిళా మండలి సోదరీమణులు చేస్తున్న సేవలకు రెండు చేతులు జోడించి నమస్క రిస్తున్న. మీ సేవలు వెలకట్టలేనివి మీ సేవలు దేశానికే ఆదర్శం అనిఅఖిల్ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..సఖి సోదరిమణులు మదర్ తెరెసా బిడ్డలని వర్ణించారు. సేవా కార్యక్రమాలలో మీరు భారత దేశంలో మొదటి స్థానంలో నిలిచారంటే మీ త్యాగానికి హ్యాండ్సప్ అని అన్నారు. మీరు సఖి మహిళా మండలి లో సభ్యులుగా



ఉన్నందుకు ప్రతి సోదరీమణి గర్వంతో తల ఎత్తుకునే సంద ర్భాన్ని కల్పించిన భద్రాచలం సోదరీమణులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. చెప్పకపోయినా మీరు ఇలాంటి మంచి సేవ కార్య క్రమాల్లో పాలు పంచు కుంటు న్నందుకు కృతజ్ఞతలు తెలియ జేశారు. సఖి మహిళా మండలి ద్వారా ఇప్పటివరకు700 సేవా కార్యక్రమాలు చేసి తమను తాము మహిళా సోదరీమణులు అని నిరూపించుకుంటున్నసంద ర్భాన్ని చూస్తే చాలా సంతోషంగా ఉందని అన్నారు. సఖి మహిళా మండలి సోదరీమణి ఐక్యమ త్యానికి, క్రమశిక్షణకు దేశం మొత్తం నీరాజనాలు పలుకు తుందని అన్నారు.ఈ కార్య క్రమంలో నేషనల్ వైస్ ప్రెసిడెంట్ యాసం.ఈశ్వరమ్మ, నేషనల్ జాయింట్ సెక్రటరీ కుంజా రమాదేవి, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమరం సత్యవతి, నేషనల్ కో కన్వీనర్ తుష్టి లక్ష్మి, సిరిసాల స్వప్న, మిరియాల నాగమణి, పార్వతి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శైలం పాద యాత్ర భక్తి మీది భాధ్యత మాది : రామక్రిష్ణ






**ఎల్బీనగర్ ఫిబ్రవరి 08 :** శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనానికి కాలినడకన వెళ్ళుటకు భక్తులు వేలాదిగా తరలిరావాలని ఎల్బీనగర్ నియోజకవర్గం సాహెబ్ నగర్ కు చెందిన శివభక్తుడు రామక్రిష్ణ తెలిపారు.ఆదివారం ఉదయం నిర్వహించిన మీడియా సమావేశంలో రామక్రిష్ణ మాట్లాడుతూ... సాహెబ్ నగర్ లోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద నుండి సోమవారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ మహాశివరాత్రికి కాలినడకన వెళ్లి భ్రమరాంబిక సమేత శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకోవాలని కోరిక ఉన్న స్వాములు, భక్తులకు రామక్రిష్ణ తమ సొంత సహకారంతో తీసుకెళ్తా మన్నారు. కాలినడక ప్రారంభం నుండి శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనం అనంతరం తిరిగి వనస్థలిపురం వచ్చే వరకు అంతతామే చూ సుకుంటున్నట్టు రామక్రిష్ణ తెలిపారు. అదేవిధంగా గతంలో కాలినడకన వెళ్లి వచ్చిన వారి సలహా సూచనలను తమకు ఇవ్వాల్సిందిగా కోరారు. అదేవిధంగా ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ రాజశేఖర్ భోజన సదుపాయానికి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.

# విద్యుత్ సరఫరాలో ఎలాంటి లోపాలున్న ఫిర్యాదులను మీటర్ నెంబర్ అడ్రస్ తోసహా నమోదు చేయాలి

- ప్రజావాణి ద్వారా విద్యుత్ సమస్యలను స్వీకరించి పరిష్కరిస్తాం
- ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
- కన్స్యూమర్ గ్రీవెన్స్ రీడ్రెసల్ ఫోరం చైర్పర్సన్ నారాయణ

**ఆసిఫాబాద్: ఫిబ్రవరి 8,** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలో ని సబ్ స్టేషన్ ఆవరణలో ఏర్పా టు చేసిన ప్రింట్అండ్ ఎలక్ట్రానిక్ మీడియాసమావేశంలోతెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సమస్త కన్స్యూమర్ గ్రీవెన్స్ రిడ్రేసల్ ఫోరం చైర్ పర్సన్ ఎరుకల నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని టెక్నికల్ మెంబర్ సలంద్ర రామకృష్ణ, ఫైనాన్స్ నెంబర్ సత్యనారాయణ,4వ ఇండిపెం డెంట్ మెంబర్ మద్రిపల్లి రాజా గౌడ్ లతో కలసి చైర్ పర్సన్ సత్యనారాయణ మాట్లాడుతు టీజీఎస్ పిడిసిఎల్ పరిధిలో నిజామాబాద్,ఆదిలాబాద్,కామారెడ్డి,నిర్మల్,మంచిర్యాల్,ఆసిఫాబ ాద్, రాజన్న సిరిసిల్ల,జగిత్యాల జిల్లాల హెచ్ టి,ఎల్ టి, వినియో గదారుల విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికివిద్యుత్ ఫోరం అందుబాటులో ఉందని విద్యుత్ సమస్యలుఎలాంటి సేవ లోపాలు ఉన్న విద్యుత్ ఫోరంకు ఫిర్యాదు చేయాలని అన్నారు.తమ విద్యుత్ సమస్యల ఫిర్యాదును రాతపూర్వకంగా రాసి సర్వీస్ కనెక్షన్ (మీటర్) నెంబర్ పూర్తి వివరాలు చిరునా




మాతో కూడిన ప్రజా ఫిర్యాదును ఉత్తర తెలం గాణ ప్రాంత విద్యుత్ పంపిన సంస్థకు, కన్స్యూమర్ గ్రీవెన్స్ రిడ్రేసల్ ఫోరమ్ పవర్ హౌస్ కాంపౌండ్ వర్ని రోడ్ నిజాంబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్రం కు పోస్టుల ద్వారా గాని లేదా సిజిఆర్ 2 ఎన్ ఐ జెడ్ ఏ ఎం ఏ బి ఏ డిఏజిమెయిల్.కం కు మెయిల్ ద్వారా గాని లేదా వ్యక్తిగతంగా గాని అదేవిధంగా 8712481312 /8712481315/8712481317/8712485207 వాట్సాప్ నంబర్లపై లేదా టోల్ ఫ్రీనెంబర్ 1912 పై తమ విద్యుత్ సమస్యలపై కార్యాలయానికి లిఖితపూర్వకముగా ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. విద్యుత్సరఫరాలో వచ్చే అంతరాయ ములు,విద్యుత్ మీటర్ సమస్య లు,విద్యుత్ హెచ్చుతగ్గు సమ స్యలు,మీటర్ ఎక్కువగా తిరుగు సమస్యలు,విద్యుత్ బిల్లుఎక్కువ వచ్చుట, అదేవిధంగా కొత్త సర్వీసు మీటర్లు అదనపు లోడు ఇచ్చుట,విద్యుత్ సమస్యలు నిరాకరణ లేక జాప్యం డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్ఫార్మర్ సమస్యలు ఓవర్లోడ్ కాలి పోవుట ఎల్ టి కేటగిరి మార్చుట ఫేస్ మార్చుట విద్యుత్ సమస్యకు సంబంధించి ఇతర సమస్యలు మీ విద్యుత్ కు సంబంధించిన అన్ని రకాల సమస్యలు ఫిర్యాదు చేయడానికి ఎలాంటి రుసుము చెల్లించిన అవసరం లేదని అన్నారు. అదేవిధంగా ఫిర్యాదు చేయడానికి వకీలు (లాయర్లను) కూడా పెట్టవలసిన అవసరం లేదని అన్నారు. నేరుగా మీ విద్యుత్ సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి విద్యుత్ ఫోరం సభ్యులు మీ దగ్గరికి వచ్చి విద్యుత్ సమస్యల పరిష్కారానికి కావలసిన వివరాలు సేకరిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సబ్ డివిజన్ విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యాలీ కి పండుగ వచ్చింది



**అల్లూరి సీతారామరాజు జిల్లా ,గుమ్మ కోట, ఫిబ్రవరి 8,** ప్రకృతి వ్యాలీ ఎంతో అందమైనది... లో సహజ సౌందర్యంతో చూపరులను ఎంతగానో ఆకట్టుకునే సుందరమైన ప్రదేశం. ఈ ప్రాంతంలోఫిబ్రవరి 2 నుండి 11వ తేదీ వరకు పత్రీజీ ధ్యాన మహా యాగం అనంతగిరి మండలం, గుమ్మ కోట పంచాయతీ, అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రకృతి వ్యాలీ లో పిరమిడ్ ధ్యానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.సాలూరు నుండి శ్రీ శ్యామలాంబ ఆలయ కమిటీ చైర్మన్ అక్యాన అప్పారావు,త్రివేణి దంపతులతో పాటు పిరమిడ్ ధ్యానులు హాజరయ్యారు. సభలతోపాటు ప్రవచనాల తో పాటు,స్టాళ్లు సంస్కృతిక, విజ్ఞానదాయకమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, కుటుంబ సభ్యులకు ఉపాధి, వారి పిల్లలకు ఉచిత విద్య

- కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్ సత్యనారాయణ

**ఆసిఫాబాద్:ఫిబ్రవరి 8,** ఖమ్మం జిల్లాలో తెలంగాణ పొలిటికల్ జేఏసీ సెక్రెటరీ జనరల్ బత్తుల సోమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్ నరాల సత్యనారాయణ ముఖ్య అతిథి గా పాల్గొని తెలంగాణ ఉద్యమ కారుల ఐక్యవేదిక సభ్యులతో కలిసి మాట్లా డుతూ..తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల కార్పొరేషన్



పదివేల కోట్లతో ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, 25 వేల పెన్షన్ సౌకర్యం,తోపాటు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. ఉద్యమకారుల కుటుంబ సభ్యుల ఉపాధి కల్పించి వారి పిల్లలనుకు ఉచిత విద్యను, అందించాలని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఆశయాల కోసం త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ పొలిటికల్ జేఏసీ తరపున కలుస్తామని అన్నారు. ఉద్యమకారుల యొక్క ఆకాంక్ష లను నెరవేర్చే విధంగా కృషి చెయ్యాలని ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇస్తామని తెలియజేశారు అదేవిధంగా ఢిల్లీ వెళ్లి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ మల్లికార్జున ఖర్గే తోపా టుకాంగ్రెస్ అగ్ర నాయకులను కలిసి ఉద్యమకారుల ఆశ లు ఆశయా లు, ఆకాంక్షలు నెరవేర్చే విధంగా కృషి చేస్తామని అన్నారు.

# బిర్యానీ ఆకు కేవలం సువాసనకే కాదు.. ఆరోగ్యానికి ఎంతో మంచిది



భారతీయ వంటగదిలో మసాలా దినుసులకు ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. అందులోనూ బిర్యానీ అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది బిర్యానీ ఆకు (దీఖఎ ాామఖట). బిర్యానీ, పులావ్లో రుచీ, సువాసనకు బిర్యానీ ఆకు తప్పకుండా వాడుతారు. ఈ చిన్న ఆకులో గుమ గుమలాడే సువాసనే కాదు, అద్భుతమైన ఔషద గుణాలు కూడా ఉన్నాయి.. దీన్ని పూర్వకాలం నుంచి ఆయుర్వేదంలో వాడుతు న్నారు.1. జీర్ణ వ్యవస్థకు ప్రాణవాయు వు:ప్ర స్తుతం చాలా మంది ఎదుర్కొనే ప్రధాన సమస్య అజీర్ణం. బిర్యానీ ఆకులో ఉండే కొన్ని రకాల ఎంజైమ్లు ఆహారం త్వరగా జీర్ణం కావడానికి తోడ్పడతాయి. కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి ఇబ్బందులను తగ్గిస్తుంది. అందుకే ఫంక్షన్స్ లో తినే భోజనాల్లో బిర్యానీ ఆకు తన్పకుండా ఉండాల్సిందే.2. మధుమేహానికి సహజ ఔషధం:రక్తంలో చక్కెర స్థాయిలను క్రమబద్ధీ కరిం చడంలో బిర్యానీ ఆకు అద్భుతంగా పనిచే స్తుంది. ఇది శరీరంలో ఇన్సులిన్ సామర్థ్యాన్ని పెంచుతుంది. టైప్ - 2 మధుమేహంతో బాధపడేవారికి తమ ఆహారంలో ఈ ఆకును క్రమంగా చేర్చుకోవడం వల్ల గ్లూకోజ్ స్థాయిని నియంత్రణలో ఉంచుకోవచ్చు.3. గుండె ఆరోగ్యం:మన గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే 'రుటిన్', 'కాఫిక్ యాసిడ్' వంటి పోషకాలు బిర్యానీ ఆకులో పుష్కలంగా ఉన్నాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ను తొలగించి, గుండె రక్తనా ళాలను బలోపేతం చేస్తాయి. తద్వారా గుండె జబ్బుల ముప్పు తగ్గుతుంది.4.ఒత్తిడిని తగ్గిస్తుం ది:నేటి సమాజంలో చాలా మందికి మానసిక ఒత్తిడి సాధారణమైపోయింది. బిర్యానీ ఆకులో ఉండే 'లైనాలూల్' అనే పదార్థం ఒత్తిడిని కలిగి ంచే హార్మోన్లను తగ్గిస్తుంది. రాత్రిపూట బిర్యానీ ఆకు వేసిన టీ తాగడం వల్ల మనసు ప్రశా ంతంగా మారి, హాయిగా నిద్ర పడుతు ంది.5.కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం:బిర్యానీ ఆకులో యాంటీ ఇన్ఫ్లమేటరీ (వాపు నిరోధక) గుణాలు ఉన్నాయి. దీని నుంచి తీసిన నూనెను తక్షణమే ఉపశమనం లభిస్తుంది.


# నర్సంపేట అంటేనే పోరాటాల గడ్డ ఉద్యమాల అడ్డా: మాజీ మంత్రి కేటీఆర్

**-నర్సంపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోలో పాల్గొన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కలవకుంట్ల తారకరామారావు...**

**నర్సంపేట: 8 ఫిబ్రవరి :**వరంగల్ జిల్లా, నర్సంపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కలవకుంట్ల తారకరామారావు ఆదివారం పాల్గొన్నారు.కేటీఆర్ రాకతో నర్సంపేట గులాబీ వనంలా మారింది.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆహ్వానం మేరకు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపును ఆకాంక్షిస్తూ కేటీఆర్ ప్రసంగించారు.ఈ కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు నూతన ఉత్తేజం నింపింది. రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్ మాట్లాడుతూ:నర్సంపేట అంటేనే పోరాటల గడ్డ ఉద్యమాల అడ్డా అని, ఒక్క తప్పు ఓటు వేసినందుకు రెండేళ్లుగా



గోస పడుతున్నామని, హామీల పేరుతో మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ కు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. తెలంగాణ ప్రజలకు ఉచిత హామీల పేరుతో అధికారంలోకి వచ్చిందని, తులం బంగారం, 4000 పెన్షన్, బతుకమ్మ చీర, రంజాన్ తోఫా, సకాలంలో రైతులకు యూరియా, డిసెంబర్ లో ఇవ్వవలసిన రైతు భరోసా ఫిబ్రవరి



వచ్చిన రైతు భరోసా ఇంకా రాలేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే ఆడవాళ్ల మెడలో పుస్తెల తాడు దొంగతనం చేసే దండుపాళ్యం బ్యాచ్ అని వెక్కిరించారు.నర్సంపేట పట్టణ ప్రజలు 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కోరారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 1
సోమవారం,
ఫిబ్రవరి 09, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


## ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న ముళ్లపోదలు పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరచిన కిష్టంపేట గ్రామ సర్పంచ్ పురుషోత్తం భాగ్య రవీందర్



**కాల్వ శ్రీరాంపూర్:** కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామంలో ఆదివారం రోజున ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద అధికంగా పెరిగిన ముళ్ళ పొదలను అలాగే పిచ్చి మొక్కలను గ్రామ సర్పంచ్ పురుషోత్తం భాగ్య రవీందర్ ఆధ్వర్యంలో,తొలగించి శుభ్రపరచినారు,ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతూ, పనులను కొనసాగిస్తామన్నారు.గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండి పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.కార్యక్రమంలో సర్పంచ్ భాగ్య రవీందర్ తో పాటు మచ్చ సంపత్,తిప్పారపు చంద్రయ్య, తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బోనాల పండుగను కనుల పండగగా జరుపుకున్న గ్రామస్తులు



**ఫిబ్రవరి 08 ( బాసర ) :**నిర్మల్ జిల్లా :బాసర మండల కేంద్రంలో కీర్గుల్( కె) గ్రామంలో బోనాల పండుగను కనుల పండుగగా జరుపుకున్నారు . అంగరంగ వైభవంగా పోచమ్మ అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవార్లను పాలు పెరుగులతో. నైవేద్యలు సమర్పించారు.గ్రామస్తులు కులమతలకు అతీతంగా మేకలను బలి చేసి అమ్మవారికి పాడిపంటలతో చల్లగా వర్ధిల్లాలని మొక్కలు చెల్లించుకున్నారు చల్లగా ఉండాలని.భక్తులు వేడుకున్నారు.బోనాల పండగ వాతావరణంలో గ్రామస్తులు సంబరంగా పండగను జరుపుకున్నారు.

## రామగుండం కార్పొరేషన్ 41వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థికి మద్దతుగా బిజెపి రాష్ట్ర నాయకుల ప్రచారం





**గోదావరిఖని :** రామగుండం కార్పొరేషన్ ఎలక్షన్ లో భాగంగా 41వ,డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి,చుక్క.సాయి ప్రదీప్ కు మద్దతుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు,మెరుగు హనుమంతు గౌడ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మెరుగు హనుమంతు గౌడ్ మాట్లాడుతూ యువకుడు విద్యావంతుడు అయినటువంటి చుక్క సాయి ప్రదీప్, ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని డివిజన్ ప్రజలను విజ్ఞప్తి చేశారు.ప్రదీప్ ని గెలిపిస్తే డివిజన్ ని అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తాడని,మీ ఇంట్లో మనిషిలా ఉంటూ మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాడని సందర్భంగా మెరుగు హనుమంతు గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా, డివిజన్ లో జరిగిన ప్రచార కార్యక్రమంలో రామగుండం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కోఆర్డినేటర్,కొండపర్తి సంజీవ్,కాసిపేట శివాజీ,శ్యాం కుమార్, కిరణ్ కుమార్,అధిక సంఖ్యలో డివిజన్ మహిళలు,భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

## ఒప్పందానికి విరుద్ధంగా మెగా కంపెనీ

### ఇప్పటికే ప్రజల్లో వ్యతిరేక ఛాయలు



**జైపూర్, ఫిబ్రవరి :8:**జైపూర్ మండలం శెట్టిపల్లికి చెందిన ఐదు రైతు కుటుంబాలు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణాలు చేపడుతున్న మెగా కంపెనీ పై స్థానిక పీఎస్ లో ఆదివారం ఫిర్యాదు చేశామన్నారు.లీజ్ ఒప్పందానికి విరుద్ధంగా తమ వ్యవసాయ భూమిలో నిర్మాణాలు చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లీజు భూమి రైతులు గౌడ పాపయ్య,తుండ్ల గట్టయ్య,దేవరాయ గట్టు,ఇగ్గడి గట్టయ్య ,తూర్కి రాజేశ్వరి మాట్లాడుతూ అగ్రిమెంట్ ప్రకారం తమకు రావాల్సిన బకాయి డబ్బులు కంపెనీ చెల్లించలేదని ఆరోపించారు.వ్యవసాయ భూమిని మొత్తం ధ్వంసం చేసి, ఇష్టారీతిన నిర్మాణాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నఫలంగా లీజును రద్దు చేసుకొని, తమ భూమిని తమకు అందజేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఇప్పటికే మెగా కంపెనీ నిర్లక్ష్య ధోరణి వలన గ్రామాల్లో నిరసనలతో ఆందోళన పరిస్థితులు ఉధృతం అవుతున్నాయని, అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో ప్రజల్లో అసహనం పెరుగుతోందని కుందారం,శెట్టిపల్లి, నర్సింగాపూర్, బెజ్జాల వివిధ గ్రామాల స్థానికులు నిరాశ వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంతో భద్రత నిబంధనలు పాటించక, దుమ్ము ధూళితో రోజువారి జీవితాలపై ప్రభావం ఏర్పడడమే కాకుండా వివిధ సమస్యలు ఎదురవుతున్నాయని మెగా కంపెనీ పై వ్యతిరేక ఛాయలు పెరుగుతున్నాయని పలువురు సూచిస్తున్నారు.

## నేను మీ మనిషిని - ఆశీర్వదించాలని కోరిన

### 6వ వార్డ్- కాంగ్రెస్ అభ్యర్థి రాణి - చందూలాల్.



**బైంసా:ఫిబ్రవరి 08** కాలనీ అభివృద్ధికై కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని 6వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రాణి చందులాల్ కోరారు, తన ఎన్నికల్లో ప్రచా రంలో భాగంగా ఆరో వార్డులో ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. గత 10 సంవత్సరాలు నాలుగవ వార్డులో చేసిన అభివృద్ధిని గమనించి ప్రజలు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు, గత పది సంవత్సరాలుగా వెనుకబడ్డ ఏపీ నగర్ గోపాల్ నగర్ శాస్త్రి నగర్ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమవు తుందని తెలియ జేశారు, ప్రజలు గమనించి అభివృద్ధికై పట్టం కట్టాలని కోరారు, ప్రచార కార్యక్ర మంలో మున్నూరుకాపు సంఘం నాయకులు రాజేశ్వర్, ఆత్మ డైరెక్టర్ రాజేందర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## నేటి తరానికి ఆదర్శప్రాయురాలు భాష బోయిన కనకమ్మ

### సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి



**ఎల్కతుర్తి :**సమాజంలో అసమానతలు నిర్మూలించబడి దోపిడీ పీడన వివక్షతల నిర్మూలన జరిగి సమ సమాజం ఏర్పడాలని విప్లవోద్యమం కొనసాగుతున్న నేపథ్యంలో భాష బోయిన కనకమ్మ మరణం విప్ల ఉద్యమానికి తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి తెలిపారు. శనివారం ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో భాష బోయిన కనకమ్మ భౌతిక కాయంపై ఎర్రగుడ్డ కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ కొడుకు బీరప్ప సాయుధ పోరాటంలో భూమి పంచాలని, కూలి పెంచాలని, ధరలు దించాలని దోపిడీ పీడన వివక్షతల నుండి ప్రజల్ని విముక్తి చేయాలని ప్రజా పోరాటాలలో పాల్గొన్నారని, కొడుకు బీరప్పతోపాటు తల్లి భాష బోయిన కనకమ్మను తీవ్ర రాజ్య నిర్బంధం ఎదుర్కొన్నటువంటి ధీరురాలు కనుకమ్మ అని తెలిపారు. తండ్రి భాష బోయిన బౌత్ మల్లయ్య కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టిన కనకవ్వ కొడుకు చేస్తున్న ప్రజాపోరుకు ధైర్యాన్ని తోడునిచ్చిందని, గొర్ల పెంపకంతో కుటుంబాన్ని పోషించుకుంటూ పీడితుల పక్షపాతిగా కొడుకు చేస్తున్న ప్రజా పోరాటాలకు తల్లిగా తండ్రి బౌతు మల్లయ్య అందించిన ఎర్ర జెండాకు అండగా నిలిచిన నిలువెత్తు నిదర్శనం భాష బోయిన కనకమ్మ అని, ఆమె నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయం అని కొనియాడారు. లాఠి చార్జీలను, పోలీస్ స్టేషన్లలో నిర్బంధాలను ధైర్యంగా ఎదుర్కొన్న ధీరురాలు భాష బోయిన కనకమ్మ నేటి తరం మహిళలకు, కార్మిక వర్గానికి స్ఫూర్తిదాయకమన్నారు. పేదరికం దిగువ కులం, నిరక్షరాస్యత ఏది కూడా సామాజిక విప్లవోద్యమానికి అడ్డంకి కాదు అనడానికి కనుకవ్వే నిదర్శనమని పేర్కొన్నారు. తండ్రి అందించిన ఎర్రజెండా నీడలోనే బిడ్డ కనకవ్వ కొనసాగడం,కొడుకు బీరప్ప సాయుధ పోరాటంలో ఎన్కౌంటర్లో అమరుడు కావడం వారి త్యాగాలకు నిదర్శనం అన్నారు. అలాంటి కుటుంబం నుండి భాష బోయిన సంతోష్ విద్యార్థి ఉద్యమ నేతగా నేడు కొనసాగడం వారి విప్లవ వారసత్వానికి నిదర్శనమని, కనకవ్వ మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం సాగిన అంతిమయాత్రలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సూరారం గ్రామ సర్పంచ్ భాష బోయిన కొమురయ్య, మనుమడు భాష బోయిన సంతోష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రే లక్ష్మణ్, నేదునూరి రాజమౌళి,జక్కు రాజు గౌడ్, ఊట్కూరి రాములు, ఓదెలు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊట్కూరు ప్రణీత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, వేర్పుల చరణ్,గ్రామస్తులు భాష బోయిన సురేష్, భాష బోయిన కుమార్, భాషబోయిన సాంబరాజు, కనకమ్మ కూతుళ్లు, మనుమలు, మనుమరాల్లు,బంధుమిత్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విప్లవ అభినందనలతో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నేదునూరి రాజమౌళి.

## ఇంటి ఇంటికి ప్రచారం చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాటిల్



**బైంసా :** పట్టణంలోని 25 వ వార్డులో నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు గౌరవ ఖానాపూర్ శాసనసభ్యులు శ్రీ వెడ్మ భోజ్జు పటేల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అంటేనే అన్ని కులాలకు మతాలకు అన్ని వర్గాలకు సంబంధించిన పార్టీ అని సెక్యూలర్ పార్టీ అని వర్గాలు అభివృద్ధి చెందితేనే భారతదేశం అభివృద్ధి చెందుతుంది అని నమ్మే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బైంసా పట్టణ కేంద్రంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇద్దామంటే కోర్టులో కేసు వేసి హైకోర్టు నుండి స్టే తీసుక వచ్చి బైంసా పట్టణ కేంద్రానికి ఒక్క ఇల్లు కూడా రానివ్వకుండా చేసిన పార్టీ ఎంఐఎం పార్టీ అని అన్నారు. ఇక్కడ పేద ప్రజల గురించి వాళ్లకు అవసరం లేదని వాళ్ళ సొంత రాజకీయ లాభం కోసం మాత్రమే రాజకీయం చేస్తారని అన్నారు.బైంసా పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి బైంసా పట్టణంని ఇంకా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు మీరు ఇక్కడ మున్సిపల్ చైర్మన్ ను గెలిపిస్తే మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తీసుకువచ్చి ఇక్కడ ఎన్ని నిధులు అవసరమైతే అన్ని నిధులు ఇచ్చి దేశంలోనే రోల్ మోడల్ మున్సిపాలిటీగా బైంసా పట్టణం యొక్క మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానని అన్నారు.పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడే ఏకైక పార్టీ ఏదైనా ఉంది అని అంటే అది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఎలక్షన్ అయిన తర్వాత బైంసా మున్సిపాలిటీకి పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేపించి బైంసా మున్సిపాలిటీ దేశానికి ఆదర్శంగా రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో తదితరులు పాలుగోన్నారు

## పలు గ్రామం లలో భూమి పూజ చేశిన ఎమ్మెల్యే పవర్ రామారావు పాటిల్



**బైంసా :** పట్టణం లోని మరియు అన్ని గ్రామం లోని లోకేశ్వరం మండలంలో రూ.రెండు కోట్ల ఎనబై లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ లోకేశ్వరం మండలంలోని పలు గ్రామాల్లో మహిళా సమాఖ్య సంఘ భవనాలు, అంగన్వాడి భవనాలు మరియు గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు సంబంధించి మొత్తం రూ.రెండు కోట్ల ఎనబై లక్షల నిధులతో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చేపట్టిన అభివృద్ధి పనులు అబ్దుల్లాపూర్ గ్రామంలో విఓ భవనం నిర్మాణం,వట్టోలి గ్రామంలో విఓ భవనం నిర్మాణం,ధర్మోర గ్రామంలో రెండు అంగన్వాడి భవనాలు మరియు విఓ భవనం నిర్మాణం,పంచగుడి గ్రామంలో విఓ భవనం నిర్మాణం,మోడం గ్రామంలో విఓ భవనం నిర్మాణం,లోకేశ్వరం మండల కేంద్రంలో విఓ భవనం నిర్మాణం,గాడ్ చందా గ్రామంలో విఓ భవనం నిర్మాణం,బాగపూర్ గ్రామంలో విఓ భవనం నిర్మాణం,రాజుర గ్రామంలో విఓ భవనం నిర్మాణం,మన్మధ్ గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ మరియు విఓ భవనం నిర్మాణం, కిస్తాపూర్ గ్రామంలో విఓ భవన నిర్మాణ,పొట్పెల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు బిలోలి గ్రామంలో వి ఓ భవనం నిర్మాణం,సత్గావ్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ అభివృద్ధే ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతి నిధులు, అధికారులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తదితరులు పాలుగోన్నారు

## ప్రియమైన 49వ డివిజన్ నా కుటుంబ సభ్యులారా, ఈ ఎన్నిక నా కోసం పదవి కోసం కాదు



**గోదావరిఖని** మీ జీవితాల్లో మార్పు తీసుకురావాలనే, బాధ్యత తో మీ ముందుకు వస్తున్న ఒక సేవకుడి పోరాటం.నేను ఐత శివ కుమార్.ఆలయ ఫౌండేషన్ ద్వారా ఎవరికైనా రక్తం అవసరమైతే -అర్ధరాత్రైనా పరుగెత్తిన వాడిని,హాస్పిటల్ బిల్లులతో ఇబ్బంది పడితే -- నా వంతు భారం మోసిన వాడిని,నిరుపేద ఆడపిల్ల పెళ్లి అంటే --తండ్రిలా నిలిచిన వాడిని.సేవే నా జీవితం...అదే నా రాజకీయ మార్గం.పాత 32వ డివిజన్ లో,కార్పొరేటర్గా ఉన్నప్పుడు,ఆఫీస్ చుట్టూ తిరగకుండా,ప్రజల ఇంటి తలుపు తట్టిన నాయకుడిని.రోడ్లు, డ్రైనేజీ, నీళ్లు, సర్టిఫికేట్లు,చిన్న సమస్య నుంచి పెద్ద సమస్య వరకు“శివ ఉన్నాడు” అనే నమ్మకం కలిగించాను.ఇప్పుడు కొత్తగా ఏర్పడిన 49వ డివిజన్ ఇది నా బాధ్యత,ఈ డివిజన్ను,అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతం కాకుండా,రామగుండానికి గర్వంగా నిలిచే డివిజన్గా మార్చడమే నా కల. ప్రతి వీధికి మంచి రోడ్డు ప్రతి ఇంటికి శుద్ధి చేసిన తాగునీరు డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం పారిశుద్ధ్యం, వీధి దీపాలతో భద్రత పేదలకి పథకాలు --దళారుల్లేకుండా యువతకు అవకాశాలు, మహిళలకు భరోసా ఇవి హామీలు కాదు...నేను చేసి చూపించిన అనుభవం తో చెప్పే మాటలు.కాబట్టి ఈసారి సీరియల్ నెంబర్: 06 ఏసీ గుర్తు పై,మీ అమూల్యమైన ఓటు వేసి,మీ మధ్యే పెరిగిన,మీ బాధను తన బాధగా భావించే మీ సేవకుడు ఐత శివ కుమార్ ను ఆశీర్వదించండి.మీ ఓటు నా గెలుపు కాదు...49వ డివిజన్ భవిష్యత్తుకు పెట్టే పునాది.

## ఘనంగా నదము గ్రంథావిష్కరణ

**ఫిబ్రవరి 08 ( బాసర ) :**నిర్మల్ జిల్లా :- బాసర ప్రముఖ రచయిత కవి సుప్పని సత్యనారాయణ, భీమన్న సాహితీ పీఠం అధ్యక్షులు రచించిన నదము గ్రంథావిష్కరణ జరిగింది.శ్రీ బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంలో రాష్ట్ర గీత రచయిత స్వర్గీయ డాక్టర్ అందెశ్రీ కుమారుడు దత్త సాయి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నాడు.వేద ఆశీర్వచన మండపంలో దత్త సాయి రచించిన నదము గ్రంథాన్ని అమ్మవారి సన్నిధిలో ఆవిష్కరించారు. అందెశ్రీ గత 35 సంవత్సరాలుగా క్షేత్రంతో మంచి అనుబంధం ఉందని ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 తేదీన బాసరకు వచ్చి శ్రీ అమ్మవారిని దర్శించుకుని వెళ్ళేవారని గుర్తు చేశారు.వాక్కులమ్మ ప్రచురణలు పేరిట వారి సంకల్పంలో భాగంగా ఇప్పటివరకు 5 పుస్తకాలను ప్రచురణ చేస్తూ ఆరవ పుస్తకంగా నదము పుస్తకాన్ని కూడా ప్రచురణకు ముందుకు రావడం జరిగింది అని చెప్పారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆర్టిస్ట్ బిక్కనూరి రవి,దాసరి రాజేష్, సుప్పని సాయి కృష్ణ,బొద్దుల హరికృష్ణ పాల్గొన్నారు.



## డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన నిఖిలశ్రీని ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)




**ఎన్టీఆర్ జిల్లా ఫిబ్రవరి 8**
ఇటీవల విడుదలైన గ్రూప్--1 ఫలితాల్లో విజయం సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన భాగం నిఖిలశ్రీని పశ్చిమ ఇబ్రహీం పట్నంలోని ఆమె నివాసంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శనివారం ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.తన చిన్ననాటి స్నేహితుడైన వెంకట రవి శ్రీరామచంద్ర కూతురు డిప్యూటీ కలెక్టర్‌గా ఎన్నికవ్వటం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తెలిపారు. నిఖిలశ్రీ సాధించిన ఈ విజయం మన జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. ఆమెను ప్రోత్సహిస్తూ ఈ స్థాయికి ఎదిగేలా చేసిన ఆమె తల్లిదండ్రులు వెంకట రవి శ్రీరామచంద్ర , గీతల గకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## కబ్జా కోరల్లో గ్రామ కంఠం భూములు




**భాకరాపేట,** చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట పంచాయతీ 167 వ సర్వే నెంబర్ లో ఉన్న గ్రామ కంఠం భూములు 32 ల సెంట్లును స్థానికంగా ఉన్న ఒక వ్యక్తి పూర్తిస్థాయిలో కబ్జా చేస్తున్న వైనం. పలు విమర్శలకు దారి తీసింది. మరం వడ్డిపల్లి సమీప ప్రాంతంలో ఉన్న 32 సెంట్లు గ్రామ కంఠం భూమి ప్రజల అవసరాల నిమిత్తం కేటాయించబడిన భూమిగా గుర్తించబడింది. అయితే ఆ భూమి పై కన్నేసిన ఒక కబ్జా కోరు పూర్తిస్థాయిలో ఇండ్ల నిర్మాణం కోసం పునాదులు తీసి బెస్ మెంట్ స్థాయి వరకు నిర్మాణ పనులు చేపట్టారు. దీనిపై స్థానికులు స్పందించి కబ్జా చేస్తున్న వ్యక్తిని నిలదీయడంతో మీకు దిక్కున చోటుకు వెళ్లి చెప్పుకోమని అతను ఎదురుదాడికి దిగుతున్నారు. ఇదంతా చూస్తున్న స్థానిక పంచాయతీ కార్యదర్శి మండల ఎంపీడీవోలు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుండడంతో భూ బాగోతాలు పెద్దోళ్ల చేతుల్లోకి వెళ్లడం వల్ల ప్రజల కనీస అవసరాల కోసం కావలసిన ప్రభుత్వ భూమి కంటి చూపు మేరకు కూడా భవిష్యత్తులో కనబడక పోతుంది అనడం ఏమాత్రం అతిశయోక్తి లేదు. దీనిపై స్థానికులు పెద్ద ఎత్తున విమర్శలు చేస్తున్నను పట్టించుకునే నాధుడే లేకపోవడంతో అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రజల అవసరాల కోసం ఉన్న గ్రామకంఠ భూములను కాపాడి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు

## భవాని పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన

**కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (కేడీ సీసీ బ్యాంక్ ) చైర్మన్ నెట్టెం రఘురాం**




**ఎన్టీఆర్ జిల్లా ఫిబ్రవరి 8 :** పెనుగంచిప్రోలు గ్రామంలో తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్, అయ్యప్ప స్వామి సేవా సమితి అధ్యక్షులువాసిరెడ్డి బెనర్జీ సతీమణి వాసిరెడ్డి భవాని నిన్న రాత్రి పరమపదించారు. ఈ దుర్వార్త తెలుసుకున్న మాజీ మంత్రి, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (కేడీ సీసీ బ్యాంక్ ) చైర్మన్ నెట్టెం రఘురాం ఈ రోజు ఉదయం వారి నివాసానికి చేరుకొని భవాని పార్థివ దేహానికి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ అపార లోటును తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు. శంకర భవాని ఆత్మకు శాంతి చేకూరాలని, వాసిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనస్ఫూర్తిగా సంతాపం వ్యక్తం చేశారు.

## పట్టణ ముస్లిం మైనార్టీ కమిటీ నియామకం చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)




**ఎన్టీఆర్ జిల్లా ఫిబ్రవరి 9**
జగ్గయ్యపేట పట్టణ ముస్లిం మైనార్టీ కమిటీ అధ్యక్షులుగా సయ్యద్ ఉమ్మర్ ని నియమిస్తూ, నియామక పత్రాన్ని ఈరోజు తమ నివాసంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ జగయ్యపేట్ట పట్టణంలో నివసిస్తున్న ముస్లిం మైనారిటీ వర్గాల సమస్యలపై కమిటీ నిరంతరం స్పందిస్తూ, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు, సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలు అందేలా కృషి చేయాలని సూచించారు. ముస్లింల సంక్షేమం కోసం కమిటీ చేపట్టే ప్రతి కార్యక్రమానికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ అన్వర్, షేక్ మదార్, షేక్ అస్లాం, షేక్ అక్బర్, దర్గా చైర్మన్ షేక్ రఫీ, షాది ఖానా చైర్మన్ సయ్యద్ షబ్బు, ఎమ్మెల్యే పీఏ నాగుల్ మీరా, వివిధ హోదాల్లో ఉన్న మత పెద్దలు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిధులు ఇచ్చింది మోదీ.... తెచ్చింది బండి

**కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి?**
**ఒక్క హామీనైనా నెరవేర్చిందా?**
**మున్సిపాలిటీలకు ఐదు పైసలైనా ఇచ్చిందా?**
**నిధులు ఇచ్చింది మోదీ....తెచ్చింది బండి**
**రెండేళ్లలో కాంగ్రెస్ ఇచ్చింది గాడిద గుడ్డు**
**పొరపాటున కాంగ్రెస్ కు ఓట్లేస్తే ట్యాక్స్ పెంచుతారు**
**తస్మాత్ జాగ్రత్త**
**సర్కార్, పేదల జాగాలు కబ్జా చేసినందుకు బీఆర్ఎస్ కు ఓటేయాలి?**
**ఆ పార్టీకి ఓట్లేస్తే డ్రైనేజీలో వేసినట్లే...**
**చొప్పదండి ఎన్నికల ప్రచార సభలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కామెంట్స్...**




**కరీంనగర్** కార్పొరేషన్ తోపాటు చొప్పదండిసహా మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులిచ్చింది కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వమె తే... ఆ నిధులు తీసుకొచ్చి తాము అభివృద్ధి చేస్తున్నామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. అట్లాంటప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. “రెండేళ్ల పాలనలో మున్సిపాలిటీలకు కాంగ్రెస్ ఒక్క రూపాయి ఇవ్వలేదు. 6 గ్యారంటీలను అమలు చేయలేదు. ఎన్నికలొస్తున్నయని తెలిసి కూడా నిధులు విడుదల చేయలేదు. అట్లాంటప్పుడు కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి”అని ప్రశ్నించారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ స్థలాతోపాటు ప్రజల జాగాలను కబ్జా చేసి అరాచకాలు చేసిన బీఆర్ఎస్ నేతలు ఏ ముఖం పెట్టుకుని మళ్లీ ఓట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. మాయమాటలు నమ్మి మోసపోవద్దని, ఒక్కసారి బీజేపీకి అవకాశమిస్తే కరీంనగర్ కార్పొరేషన్, చొప్పదండిసహా మున్సిపాలిటీలను అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చొప్పదండి పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మున్సిపాలిటీ ఎన్నికల ఇంఛార్జ్ సురభి నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే.... రాష్ట్రంలో చొప్పదండిసహా మున్సిపాలిటీల్లో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందంటే కేంద్ర నిధులతోనే.... వీధిలో వెలిగే విద్యుత్ లైట్ మొదలు రోడ్లు, డ్రైనేజీ, నీళ్ల సరఫరా, పార్కుల ఏర్పాటు దాకా అన్నీ మోదీగారు ఇచ్చే నిధులతోనే. చొప్పదండికి అమ్రుత్ 2 ద్వారా రూ.36 కోట్ల 30 లక్షలు, 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా రూ.5 కోట్ల 57 లక్షలు స్వచ్ఛ భారత్ ద్వారా రూ.42 లక్షల 66 వేలు కేంద్రం ఇచ్చింది. స్వనిధి ద్వారా 1611 మందికి రూ.2 కోట్ల 94 లక్షల లబ్ది పొందారు. చొప్పదండిలో ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ విద్యార్థులందరికీ ఉచితంగా బ్రాండెడ్ సైకిళ్లను అందించడంతోపాటు టెన్త్ పరీక్ష ఫీజు చెల్లించాను. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో చొప్పదండి అభివృద్ధి చెందలేదు. అనేక సమస్యలున్నాయి. 2022 లో రూ.33 కోట్లతో ప్రారంభమైన సెంట్రల్ లైటింగ్ రోడ్డు వెడల్పు పనులు ఇంకా పూర్తి కాలేదు.పట్టణంలో రెండు కోట్ల రూపాయల తో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం ఆగిపోయి మూడేళ్లు అవుతున్న పట్టించుకునే వాళ్ళు లేరు. రోడ్డు పైనే కూరగాయలు, పండ్ల అమ్మకాలు జరుగుతున్న దుస్థితి. పదేళ్ల క్రితం ప్రారంభించిన మిషన్ భగీరథ పథకం ఇంకా పూర్తి కాలేదు.చొప్పదండి పట్టణానికి మంచి నీరు రావడం లేదు.పక్కన ఉన్న నగునూరు నుంచి మెషిన్ భగీరథ నీరు తీసుకురావాల్సి ఉండగా 50 కిలోమీటర్లు దూరంలో ఉన్న వేములవాడ మండలం నుంచి భగీరథ నీరు సరఫరా అవుతుంది. పట్టణంలోని కుడి చెరువును ఇప్పటి వరకు అభివృద్ధి చేయలేదు. పట్టణంలోని అంతర్గత రోడ్లు అధ్వాన్న స్థితిలో ఉన్న పట్టించుకోవడం లేదు. చొప్పదండి చైర్మన్ పీఠాన్ని బీజేపీకి అప్పగించండి. ఆగిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేయిస్తా. ఇంటింటికీ మంచి నీళ్లు అందిస్తా. కుడి చెరువును అభివృద్ధి చేయిస్తా. కొత్త రోడ్లను నిర్మిస్తా. చొప్పదండి పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా. చొప్పదండి ఆసుపత్రిని కార్పొరేట్ తరహాలో అభివృద్ధి చేస్తా. వీటితోపాటు వార్డుల వారీగా నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్క రిస్తా. ఆలయాలు, బోర్లు, డ్రైనేజీలు నిర్మిస్తా.ప్రజల భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలివి. మన టౌన్ అభివృద్ధి తలరాతను మార్చే ఎన్నికలివి. చొప్పదండి అభివృద్ధికి నిధులు తెచ్చిందెవరు? మీ కోసం కొట్లాడిందెవరు? మీకు నిత్యం అందుబాటులో ఉండే నాయకులెవరు?...ఒక్కసారి ఆలోచించండి.కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేయాలి? అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా నెరవేర్చారా? మహిళలకు నెలనెలా రూ.2500లు ఇచ్చారా? తులం బంగారం, స్కూటీ ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? నిరుద్యోగులకు నిరుద్యోగ భ్రుతి ఇచ్చారా? 2 లక్షల ఉద్యోగాలిచ్చారా? విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు ఇచ్చారా? ఉద్యోగులకు జీతాలు, డీఏలు, ఈపీఎఫ్ బకాయిలు, , రిటైర్డ్ ఉద్యోగులకు బెన్ ఫిట్స్, పెన్షన్ కూడా ఇచ్చే పరిస్థితి లేదు. మరి కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేయాలి? నమ్మి చేతి గుర్తుకు ఓటేస్తే.. ఏదో చేస్తారని కళ్లలో ఒత్తులు వేసుకుని చూసిన మాట వాస్తవం. కానీ రెండేళ్లలో నయాపైసా ఇయ్యని మూర్ఖత్వ ప్రభుత్వానికి ఎందుకు ఓటేయాలి? రెండేళ్లలో రూపాయి కూడా ఇయ్యనోళ్లు రాబోయే మూడేళ్లలో ఇస్తానంటే ఎలా నమ్మేది? మున్సిపల్ ఎన్నికలొస్తున్నయని ఓట్ల కోసం మళ్లీ దొంగ హామీలిస్తూ మరో 3 ఏళ్లు రాష్ట్రంలో మేమే అధికారంలో ఉంటాం కదా... వాటిని నెరవేరుస్తామంటూ మాయ మాటలు చెబుతున్నారు. ఆ మాటలు నమ్మి మోసపోవద్దని విజ్ఞుప్తి చేస్తున్నాం. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటేసి గెలిపిస్తే అభివృద్ధి ఆగిపోతుంది. 5 ఏళ్ల నరక యాతన పడతారు....తస్మాత్ జాగ్రత్త.

# ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి - సిఐటియు

**ఎన్టీఆర్ జిల్లా ఫిబ్రవరి 8**
వత్సవాయి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ సెంటర్ నందు ఆటో ఆటో స్టాండ్ నందు సమ్మె కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి రాము మాట్లాడుతూ కార్మిక వర్గానికి నష్టం చేసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలి. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు. అధిక పెనాల్టీ వేసే జీవో నెంబర్ 21న రద్దు చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చేందుకు 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్తగా 4 లేబర్ కోడ్స్ తెచ్చింది. దేశంలో కోట్ల మంది ఉపాధి పొందుతున్న ట్రాన్స్పోర్టు రంగంలో ఎంవి యాక్ట్ సవరణ చట్టం ద్వారా ఓలా. ఊబర్ వంటి ప్రైవేటు, విదేశీ కంపెనీ సర్వీస్లకు దేశంలో అవకాశం కల్పించారు. సహజ వనరులైన ఆయిల్, గ్యాస్ నిక్షేపాలను అంబానీ, అదాని వంటి కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. ప్రైవేటు కంపెనీలు లాభాలే పరమావధిగా విపరీతంగా ఆయిల్ ధరలు పెంచుతున్నారు. ఫలితంగా ఆటో, ట్రాలీ ఆటో, టాటా ఏస్, గూడ్స్ ఆటోల



మెయిన్టెనెన్స్, స్పేర్పార్ట్స్ ధరలు, ఇన్సూరెన్స్ రేట్లు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఆటోలకు కిరాయిలు లేక ఫైనాన్స్ కిస్తీలు కట్టలేక వాహనాలు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిస్థితి రోజురోజుకూ దిగజారుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని అంతేకాక ఆర్టిఓ అధికారులు, ట్రాఫిక్ పోలీసుల వేధింపులు పెరిగాయి. ఓ 21 తెచ్చి ఇ చలానాల పేరుతో వేల రూపాయలు జరిమానాలు విధిస్తున్నారు. అన్ని రకాల ఆర్టిఓ టాక్స్, లైసెన్స్, గ్రీన్ టాక్స్ , రోడ్ టాక్స్ పెంచుకుంటూపోతున్నారు. మహిళలకు ఫ్రీ బస్ పథకం పెట్టిన తర్వాత ఆటో కార్మికుల కిరాయిలు తగ్గిపోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్నారు. వృత్తి నుండి దూరమవుతున్నారు. వీరిని ఆదుకునేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆటో డ్రైవర్లకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్, యం.వి. యాక్టు సవరణ చట్టం రద్దు చేయాలి.భారీ పెనాల్టీలు విధించే జీఓ నెం. 21 రద్దు చేయాలి.ఆటో ఉపాధిని దెబ్బతీసే ఓలా. ఓబర్ వంటి విదేశీ, ప్రైవేటీ కంపెనీలకు అనుమతి రద్దుచెయ్యాలి.-కేరళ రాష్ట్రంలో వలె ప్రభుత్వమే ఉచిత యాప్ పెట్టాలి. ఆటోల కొనుగోలుకు బ్యాంక్ ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చెయ్యాలి.పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు జె.శ్రీను ఎం.శ్రీను, నరసింహరావు,గోపి, గోవింద్, రమేష్ , శ్రీనుమధు, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు

# ఏడాదిన్నర పాలనలోనే ఎన్నో విజయాలు సాధించాము

**రహదారులు నిర్మాణంతో రాష్ట్రం అభివృద్ధిలో ముందడుగు.**
**రూ 40కోట్లతో నియోజకవర్గములో ఆగిరిపల్లి మండలంలోని పలు గ్రామాల అనుసంధానం చేస్తూ 45 కిలోమీటర్లు బి, టి, రోడ్లు శరవేగంగా పనులు.**
**రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి ...**




**నూజివీడు: ఫిబ్రవరి 8.** నూజివీడు పట్టణంతో అనుసంధానం చేస్తూ నియోజకవర్గములోని అన్ని మండలాల్లో బి, టి, సి, సి, రోడ్లు ఇప్పటికే మునుపెన్నడూ లేని విధంగా రహదారులు నిర్మించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి. మరో అడుగు ముందుకేసి అభివృద్ధిలో రారాజుగా నిలిచారు. ఆగిరిపల్లి మండలంలో సుమారు.రూ.40కోట్లతో 45 కిలో మీటర్లు బి, టి, రోడ్లు నిర్మించడానికి కంకణం కట్టారు. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యి శరవేగంగా పనులు చేపడుతున్నారు. అడవి నెక్కలం నుండి ఆగిరిపల్లి వరకు. ఆగిరిపల్లి నుండి రావిచర్ల అడ్డరోడ్డు వరకు. ఆగిరిపల్లి నుండి చొప్పరమెట్ల, ఈదురగూడెం వరకు. వట్టిగుడిపాడు రామన్నగూడెం మీదగా నూజివీడు రాజీవ్ సర్కిల్ వరకూ రహదారుల పనులు ప్రారంభించి శరవేగంగా పూర్తి చేసి ప్రజలకు అంకితం చేసి నూజివీడు అభివృద్ధి కి ఇటు నూజివీడు పట్టణ అభివృద్ధికి అహర్నిశలు పని చేస్తున్న మంత్రివర్యులకు నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఎన్నో ఏళ్ల నుండి నియోజకవర్గము అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నియోజక వర్గాన్ని అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కిస్తున్న మంత్రికి నియోజకవర్గ, ఆగిరిపల్లి మండల గ్రామాల ప్రజలు తమ కృతజ్ఞతలు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు ఎన్నో ఏళ్లుగా ఒక్క తట్ట మట్టికూడా వేయని రహదారులు కూడా ఇప్పుడు కోట్లు వెచ్చించి చక్కటి రోడ్లు నిర్మిస్తూ మా కష్టాలు గట్టు ఎక్కించి,మా చిరకాల కళ నెరవేరుస్తున్న మంత్రివర్యులు పట్ల ప్రజలు ఎంతో కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి శాసన సభ్యులు ఉండడం మా అదృష్టం అని చిరకాలం మీరే మాకు శాసన సభ్యులుగా వుండాలని కోరుకుంటున్న నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి శాస్వత చిరునామ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి.

## గార్లదిన్నె టీడీపీ మండల కన్వీనర్‌గా రంగనాయకులు ప్రమాణ స్వీకారం.. శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు

**గార్లదిన్నె ఫిబ్రవరి 8 :**తెలుగుదేశం పార్టీ గార్లదిన్నె మండల కన్వీనర్‌గా నియమితులైన జానగొండ రంగనాయకులు నిన్న ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయనను పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకలంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇల్లూరు బూత్ కన్వీనర్ మాలపాటి శాంతి కుమార్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి తూర్పింటి నరేష్ కుమార్ లు రంగనాయకులును పూలమాలలు మరియు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రంగనాయకులు గారి నాయకత్వంలో మండలంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567